మన
# తొలివెలుగు
తెలుగు దినపత్రిక
www.manatolivelugu.in
RNI: TGBIL/26/A2289
CEO & Chief Editor : Vanga Nagaraj Reddy (Raju)
హైదరాబాద్ | బుధవారం 12 ఆగస్టు 2026 | సంపుటి : 1 | సంచిక : 71 | పేజీలు : 8 | వెల : 2/-


### త్వరలో చలామణిలోకి
## పాలిమర్ కరెన్సీ నోట్‌లు.. కేంద్రం గ్రీన్ సిగ్నల్!

దేశంలో త్వరలో పాలిమర్ కరెన్సీ నోట్లు చెలామణిలోకి రానున్నాయి. రూ.10, రూ.20 విలువ కలిగిన పాలిమర్ నోట్లను క్షేత్రస్థాయి ప్రయో గాల కోసం జారీ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఒక్కో డినామినేషన్ లో వంద కోట్ల చొప్పున నోట్లను ప్రయోగాత్మకంగా జారీచేసే ప్రతిపాదనను ఆమోదిం చినట్టు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేడు పార్లమెంటుకు వెల్లడించారు. భారతీయ రిజర్వ్ బ్యాంక్ సెంట్రల్ బోర్డు సిఫార్సు మేరకు 'ఆర్‌బీఐ చట్టం-1934' లోని సెక్షన్ 25 ప్రకారం ఈ ప్రతిపాదనను ప్రభుత్వానికి పంపింది. ఈ క్షేత్రస్థాయి ప్రయోగాలు విజయవంతమైతే భవిష్యత్తులో ఈ రెండు విలువల్లోని పాలిమర్ నోట్లను క్రమబద్ధంగా జారీచేసే అవకాశం ఉంటుంది. అయితే ప్రస్తుతం చెలామణిలో ఉన్న కాగితపు నోట్ల స్థానంలో వీటిని తీసుకురావడం లేదని, వాటితో పాటే ఈ కొత్త నోట్లు కూడా అందుబాటులో ఉంటాయని ప్రభుత్వం స్పష్టంచేసింది. అయితే పాలిమర్ నోట్ల సేకరణ ప్రక్రియ ఇంకా ప్రాథమిక దశలోనే ఉందని ఆర్‌బీఐ పేర్కొన్నది. అందువల్ల వీటిని ఎప్పుడు ప్రవేశపెడతారు..? దీనికి ఎంత ఖర్చవుతుంది..? అనే విషయాలపై ఇప్పుడే కచ్చితమైన వివరాలు చెప్పలేమని తెలిపింది.

## భారీ పెట్టుబడులే
# లక్ష్యం



- డిసెంబర్‌లో 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్'..
- సదస్సును అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం
- గతేడాది వచ్చిన పెట్టుబడులు, సాధించిన పురోగతిపై నివేదిక కోరిన సీఎం
- వ్యాపార ప్రముఖులను సదస్సులో సత్కరించేలా ప్రణాళిక
- హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2 పనులపైనా సీఎం సమీక్ష
- రద్దీకి అనుగుణంగా అదనపు కోచ్‌లు సమకూర్చుకోవాలని ఆదేశం

హైదరాబాద్

తెలంగాణకు భారీ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా డిసెంబరులో 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్' నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. సదస్సును అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గత ఏడాది సదస్సు ద్వారా వచ్చిన పెట్టుబడులు, సాధించిన పురోగతిపై సమగ్ర నివేదిక సమర్పించాలని సూచించారు. గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై సీఎం ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. సదస్సు ద్వారా ప్రపంచస్థాయి పెట్టుబడులను తెలంగాణకు తీసుకురావడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. వివిధ వ్యాపార రంగాలకు చెందిన ప్రముఖులను సదస్సులో సత్కరించేలా ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. సంస్థాగత ఏర్పాట్లను - మిగతా3లో

### భారత్‌లో అరుణాచల్ అంతర్భాగం..
## మార్చడం ఎవరితరం కాదు



- ఈ వాస్తవాన్ని ఎవరూ మార్చలేరన్న విదేశాంగ శాఖ
- 27 ప్రాంతాలకు భారత పేర్లపై చైనా అభ్యంతరం
- సరిహద్దుల్లో శాంతి అత్యంత కీలకమన్న భారత్
- ఆగస్టు 6న ఎల్ఏసీ పరిస్థితిపై చర్చలు
- దౌత్య, సైనిక మార్గాలు కొనసాగించేందుకు అంగీకారం



## నెత్తురోడిన
# రహదారి

- సంగారెడ్డి జిల్లాలో వేర్వేరు రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మృతి
- రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మహిళా కూలీలు మృతి
- మరో ముగ్గురి పరిస్థితి విషమం
- సంగారెడ్డి జిల్లాలో ఆటోను ఢీకొట్టిన ట్యాంకర్ - ఐదుగురు మృతి
- మృతులు కర్ణాటక బీదర్ జిల్లా రాజగిరికి చెందిన వ్యవసాయ కూలీలు
- జహీరాబాద్‌లో కూలీ పనులకు వచ్చి తిరిగి వెళ్తుండగా ప్రమాదం

హైదరాబాద్

సంగారెడ్డి జిల్లాలో జరిగిన రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఏడుగురు మృతి చెందారు. జహీరాబాద్ మండలం సత్వార్ వద్ద ఆటోను ట్యాంకర్ ఢీకొట్టడంతో ఐదుగురు మృతి చెందారు. మరో ఆరుగురికి తీవ్రగాయాలయ్యాయి. గాయపడినవారిలో మరో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. క్షతగాత్రులను జహీరాబాద్ - మిగతా3లో


## మా డిమాండ్లలో ఎలాంటి మార్పు లేదు



- మొదటి నుంచి ఒకటే వైఖరి : ఖర్గే
- మూడు అంశాలపై విపక్షాల వైఖరి మారలేదన్న మల్లికార్జున ఖర్గే
- జంతర్ మంతర్ విద్యార్థులపై లాఠీఛార్జ్, కాల్పులపై ప్రకటనకు డిమాండ్
- రామ మందిర విరాళాల దుర్వినియోగంపై సమాధానం చెప్పాలని పట్టుబాటు

## శబరిమల మహిళల ప్రవేశంపై అక్టోబర్‌లో సుప్రీం తీర్పు

- సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ హింట్
- బోధ్ గయ ఆలయ నిర్వహణ కేసు విచారణ సందర్భంగా చెప్పిన భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్
- మే 14న తీర్పును రిజర్వ్ చేసిన రాజ్యాంగ ధర్మాసనం
- ఆలయంతో సహా మతపరమైన ప్రదేశాల్లో మహిళలపై వివక్షకు సంబంధించిన పిటిషన్లపై సుప్రీంకోర్టు తన తీర్పును రిజర్వ్



### గోదావరి నీరు చాలా
## కాస్ట్‌లీ గురూ!



- 24 రోజులకే రూ.27 కోట్ల కరెంట్ బిల్లు
- 4 రోజుల్లో 3.1 టీఎంసీల నీరు ఎత్తిపోత
- రూ.27 కోట్ల కరెంటు బిల్లు
- పొదుపుగా వినియోగించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా
- 24 రోజుల పాటు నడిచిన సీతారామ ప్రాజెక్టు మోటార్లు

హైదరాబాద్

ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడ్డ కరవు ఛాయలను తుడిచి ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు కనీసం తాగునీటినైనా అందించేందుకు ప్రభుత్వం సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాల్ని కొంత వరకు పొదుపు చేసింది. దిగువకు వెళుతున్న జలాలను ఖమ్మం జిల్లాలోని సాగర్ కాలువల్లోకి మళ్లించారు. వైరా రిజర్వాయర్‌కూ చేర్చారు. ఖమ్మం పట్టణానికి సమీపంలోకి తీసుకొచ్చారు. అయితే ఈ భగీరథ ప్రయత్నంలో నీటిపారుదల శాఖ అధికారుల లెక్కల ప్రకారం కరెంటు బిల్లు ఏకంగా రూ.27 కోట్లు దాటింది. గోదావరి జలాలను - మిగతా3లో



## చంద్రుడిపై 'మూన్ బేస్'

- ఇస్రోకు నాసా ఆహ్వానం
- భారత్, అమెరికా బాండ్ మరింత స్ట్రాంగ్!
- చంద్రుడి దక్షిణ ధ్రువం వద్ద మానవ స్థావరం ఏర్పాటుకు అమెరికా ప్రణాళిక
- ప్రతిష్టాత్మక మూన్ బేస్ కార్యక్రమంలో చేరాలని ఇస్రోకు నాసా ఆహ్వానం
- బెంగళూరులో భారత్-అమెరికా సివిల్ స్పేస్ జాయింట్ వర్కింగ్ గ్రూప్ సమావేశం

## ప్రతి అర్హుడికీ
# ఆహార భద్రత

- 3.43 కోట్ల మందికి 'స్మార్ట్' ఆహార భద్రత
- ప్రతి అర్హుడైన లబ్ధిదారుడికి నెలకు ఆరు కిలోల సన్నబియ్యాన్ని ఉచితంగా ప్రభుత్వం అందిస్తోంది
- స్మార్ట్ రేషన్ కార్డుల ప్రవేశంతో ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకత, సామర్థ్యం, లబ్ధిదారుల సౌలభ్యం మరింత పెరుగుతాయి
- ప్రతి అర్హుడికి నెలకు ఆరు కిలోల సన్నబియ్యాన్ని ఉచితంగా అందిస్తున్నాం
- ఇంత భారీ సంక్షేమ కార్యక్రమాన్ని మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా లబ్ధిదారుడి చెంతకు తీసుకెళ్లడమే స్మార్ట్ రేషన్ కార్డుల లక్ష్యం"



హైదరాబాద్

తెలంగాణలో ఆహార భద్రతకు ఇక 'స్మార్ట్' రూపం రానుంది. రాష్ట్రవ్యాప్తంగా 3.43 కోట్ల మంది లబ్ధిదారులకు సంబంధించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి స్వాతంత్ర్య దినోత్సవమైన ఆగస్టు 15న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టనున్నారు. సంగారెడ్డిలో జరిగే రాష్ట్రస్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఈ ప్రక్రియను లాంఛనంగా ప్రారంభించనుండగా, అదే రోజు రాష్ట్రంలోని 33 జిల్లా కేంద్రాల్లో ఏకకాలంలో పంపిణీ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ఏర్పాట్లపై మంగళవారం పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, పౌర సరఫరాల సంస్థ అడిషనల్ డైరెక్టర్ రోహిత్ సింగ్ తదితర ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తోనూ మాట్లాడి ముఖ్యమంత్రి - మిగతా3లో

# చంద్రుడిపై 'మూన్ బేస్'

అంతరిక్ష పరిశోధనల్లో భారత్–అమెరికా మధ్య సహకారం మరింత విస్తరించనుంది. చంద్రుడిపై మానవ పరిశోధనలను ముందుకు తీసుకెళ్లేందుకు అమెరికా చేపడుతున్న ప్రతిష్ఠాత్మక మూన్ బేస్ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో)ను అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ (నాసా) ఆహ్వానించింది. చంద్రుడి దక్షిణ ధ్రువానికి సమీపంలో మానవులు నివసించేందుకు వీలుగా శాశ్వత స్థావరాన్ని ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతోంది. వరుసగా మానవ సహిత, మానవరహిత మిషన్లను నిర్వహించి ఈ స్థావరాన్ని అభివృద్ధి చేయాలని నాసా భావిస్తోంది.



### దక్షిణ ధ్రువంపైనే ఎందుకు?

చంద్రుడి దక్షిణ ధ్రువ ప్రాంతం ప్రపంచ అంతరిక్ష సంస్థలకు అత్యంత కీలకంగా మారింది. ఈ ప్రాంతంలో నీటి మంచు, ఇతర వనరులు ఉండే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు గుర్తించారు. భవిష్యత్తులో వ్యోమగాముల జీవనానికి, పరిశోధనలకు ఇవి ఉపయోగపడే అవకాశం ఉంది. దీంతో చంద్రుడి దక్షిణ ధ్రువంపై మరిన్ని పరిశోధనలు చేపట్టేందుకు అమెరికా సహా పలు దేశాలు ప్రయత్నిస్తున్నాయి. చంద్రుడిపై శాశ్వత స్థావరాన్ని ఏర్పాటు చేయడం ద్వారా వ్యోమగాములు అక్కడ నివసిస్తూ, పనిచేస్తూ, శాస్త్రీయ పరిశోధనలు చేసే అవకాశం కల్పించాలన్నది మూన్ బేస్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. అంతేకాకుండా భవిష్యత్తులో చంద్రుడిని దాటి సుదూర అంతరిక్ష ప్రాంతాలకు మానవులను పంపేందుకు అవసరమైన సాంకేతికతను అభివృద్ధి చేయడంలోనూ ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని నాసా చెబుతోంది.

### ఆర్టెమిస్ ఒప్పందాల ఆధారంగా!

భారత్, అమెరికా మధ్య ఇప్పటికే కొనసాగుతున్న అంతరిక్ష భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే క్రమంలో నాసా ఈ ఆహ్వానం ఇచ్చింది. ఆర్టెమిస్ అకార్డ్స్ కింద ఇరు దేశాల మధ్య ఉన్న భాగస్వామ్యాన్ని ఆధారంగా చేసుకుని ఇస్రోను మూన్ బేస్ కార్యక్రమంలో భాగం కావాలని నాసా కోరింది. చంద్రుడిపై మానవ పరిశోధనలు, శాస్త్రీయ సమాచార మార్పిడి, సాంకేతిక సహకారం వంటి అంశాల్లో భారత్–అమెరికా కలిసి పనిచేసేందుకు ఈ ప్రతిపాదన ఉపయోగపడనుంది. ఈ కార్యక్రమంలో ఇస్రో భాగస్వామ్యం అయితే చంద్రుడిపై భవిష్యత్తు పరిశోధనల్లో భారత్ పాత్ర మరింత పెరగనుంది.

### బెంగళూరులో సమావేశం

భారత్–అమెరికా సివిల్ స్పేస్ జాయింట్ వర్కింగ్ గ్రూప్ తొమ్మిదో సమావేశం ఆగస్టు 5, 6 తేదీల్లో బెంగళూరులోని ఇస్రో ప్రధాన కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి భారత్ ఆతిథ్యం ఇచ్చింది. ఇరు దేశాల మధ్య కొనసాగుతున్న అంతరిక్ష సహకారాన్ని మరింత విస్తరించడం, కొత్త రంగాల్లో కలిసి పనిచేయడం వంటి అంశాలపై అధికారులు చర్చించారు. ఇప్పటికే కుదిరిన ఒప్పందాలను మరింత బలోపేతం చేసుకోవడంతో పాటు శాస్త్రీయ సమాచారాన్ని పరస్పరం పంచుకోవడం, భవిష్యత్తు పరిశోధనల్లో సహకారాన్ని పెంచుకోవడంపై ఇరు దేశాలు అంగీకరించాయి. సాధారణ అంతరిక్ష పరిశోధనలతో పాటు వాణిజ్య అంతరిక్ష రంగంలోనూ భాగస్వామ్యాన్ని విస్తరించుకోవాలని నిర్ణయించాయి.

### నిసార్ మిషన్ విజయంతో!

ఇటీవల విజయవంతమైన నాసా–ఇస్రో సంయుక్త నిసార్ మిషన్ కూడా సమావేశంలో చర్చకు వచ్చింది. భూమిని పరిశీలించేందుకు నాసా, ఇస్రో కలిసి ఈ మిషన్‌ను చేపట్టాయి. ఈ మిషన్ విజయంతో రెండు దేశాల అంతరిక్ష సంస్థల మధ్య సహకారానికి మరింత ఊతం లభించింది. నిసార్ మిషన్ తర్వాత కూడా అంతరిక్ష శాస్త్రం, సాంకేతిక రంగాల్లో మరిన్ని సంయుక్త కార్యక్రమాలను చేపట్టాలని ఇరు దేశాలు భావిస్తున్నాయి. భవిష్యత్తులో మానవ అంతరిక్ష ప్రయాణానికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధిపైనా కలిసి పనిచేయాలని చర్చించాయి.

### ట్రస్ట్ కార్యక్రమం కింద!

అంతరిక్షంతో పాటు కీలక సాంకేతిక రంగాల్లో భారత్–అమెరికా సహకారాన్ని పెంచేందుకు ట్రస్ట్ కార్యక్రమం కింద కూడా చర్చలు కొనసాగుతున్నాయి. రక్షణ, కృత్రిమ మేధ, సెమీకండక్టర్లు, క్వాంటమ్ టెక్నాలజీ, బయోటెక్నాలజీ, ఇంధనం, అంతరిక్షం వంటి రంగాల్లో సహకారాన్ని పెంచుకోవడం ఈ కార్యక్రమం లక్ష్యం. ఇందులో భాగంగా అంతరిక్ష రంగంలోనూ కొత్త అవకాశాలను అన్వేషించాలని ఇరు దేశాలు నిర్ణయించాయి. శాస్త్రీయ పరిశోధనలతో పాటు వాణిజ్య అంతరిక్ష రంగంలో సహకారం పెంచుకునే అంశాలపైనా దృష్టి సారించాయి.

### శాస్త్రీయ సమాచార మార్పిడి

ఆర్టెమిస్ ఒప్పందాల కింద శాస్త్రీయ సమాచారాన్ని పరస్పరం పంచుకోవడంపై చర్చలను ముందుకు తీసుకెళ్లాలని ఇరు దేశాలు నిర్ణయించాయి. అంతరిక్ష పరిశోధనల్లో లభించే సమాచారాన్ని శాస్త్రవేత్తలు పరస్పరం ఉపయోగించుకోవడం ద్వారా కొత్త పరిశోధనలకు అవకాశం ఏర్పడుతుందని భావిస్తున్నారు. అంతరిక్షాన్ని శాంతియుత ప్రయోజనాల కోసం వినియోగించడం, భవిష్యత్తులో అంతరిక్ష కార్యకలాపాలు దీర్ఘకాలికంగా, సురక్షితంగా కొనసాగేందుకు అవసరమైన చర్యలపైనా చర్చించారు. ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలోని అంతరిక్ష కార్యకలాపాల దీర్ఘకాలిక స్థిరత్వానికి సంబంధించిన మార్గదర్శకాలను అమలు చేయడానికి ఇరు దేశాలు తమ నిబద్ధతను పునరుద్ఘాటించాయి.

# శబరిమల మహిళల ప్రవేశంపై అక్టోబర్‌లో సుప్రీం తీర్పు

దేశవ్యాప్తంగా ఎంతో ఉత్కంఠ రేపుతున్న శబరిమల ఆలయంలోకి మహిళల ప్రవేశంపై రాజ్యాంగ ధర్మాసనం తీర్పు ఈ ఏడాది అక్టోబర్‌లో వెలువడుతుందని సుప్రీంకోర్టు మంగళవారం వెల్లడించింది. బోధ్? గయ ఆలయ నిర్వహణ కేసు విచారణ సందర్భంగా భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, శబరిమల విషయంపై మౌఖికంగా చెప్పారు. ఈ విషయాన్ని పిటిషనర్లలో ఒకరి తరఫున వాదిస్తున్న న్యాయవాది అమోల్ బి కరాండే చెప్పుకొచ్చారు. తొమ్మిది మంది న్యాయమూర్తుల ధర్మాసనం రిజర్వ్ చేసిన శబరిమల తీర్పు తర్వాత బోధ్ గయ పిటిషన్‌ను విచారణకు స్వీకరిస్తామని సీజేఐ మౌఖికంగా చెప్పినట్లు పేర్కొన్నారు. ఈ కేసును అక్టోబర్ 6వ తేదీకి షెడ్యూల్ చేశారని ఈటీవీ భారత్‌కు తెలిపారు. ఈ ఏడాది మే 14న కేరళలోని శబరిమల ఆలయంతో సహా మతపరమైన ప్రదేశాల్లో మహిళలపై వివక్షకు సంబంధించిన పిటిషన్లపై సుప్రీంకోర్టు తన తీర్పును రిజర్వ్ చేసింది. ఇందులో బహుళ మతాలు పాటించే మత స్వేచ్ఛ పరిధి, విస్తృతికి సంబంధించిన పిటిషన్లను విచారించింది. ఈ తొమ్మిది మంది న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం 16 రోజుల పాటు విచారించింది. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, సీనియర్ న్యాయవాదులు సి.ఎస్. వైద్యనాథన్, అభిషేక్ సింఘ్వీ, ముకుల్ రోహత్గీ, ఇందిరా జైసింగ్, నీరజ్ కిషన్ కౌల్, గోపాల్ శంకరనారాయణన్ తదితరులు చేసిన వాదనలను పరిగణనలోకి తీసుకుంది. భారత రాజ్యాంగం అప్పగించిన న్యాయ సమీక్ష అనే విధిని తాము చిత్తశుద్ధితో నిర్వర్తిస్తామని తీర్పు రిజర్వ్ చేసే సమయంలో సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. సామాజిక సంస్కరణ, సంక్షేమం అంశాల్లో ఆ బాధ్యతను త్యజించేది లేదని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని విస్తృత రాజ్యాంగ ధర్మాసనం అభిప్రాయపడింది. రాజ్యాంగం ప్రకారం సామాజిక సంక్షేమం, సంస్కరణల బాధ్యత శాసన నిర్మాణ వ్యవస్థదే అయినప్పటికీ ఆ అంశాల్లో న్యాయవ్యవస్థకు కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో అధికారం ఉంటుందని ఈ కేసులో కోర్టు సహాయకుడి (అమికస్ క్యూరీ)గా ఉన్న సీనియర్ న్యాయవాది కె.పరమేశ్వరన్ పేర్కొన్నారు. అత్యుత్సాహవంతుడైన సంస్కరణవాదిగా న్యాయ వ్యవస్థ ఉండదని, అదే సమయంలో ప్రేక్షక పాత్రకూ పరిమితం కాబోదని తెలిపారు. ఈ వాదనతో ఏకీభవించిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, రాజ్యాంగ విధిని న్యాయవ్యవస్థ విస్మరించజాలదని స్పష్టం చేశారు. అటు మతపరమైన ఆచారాల వ్యవహారాల్లో కోర్టుల న్యాయసమీక్ష తగదని కేంద్రం తరఫున వాదనలు వినిపించిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా పేర్కొన్నారు. శబరిమలలో 10–50 ఏళ్ల మహిళల ప్రవేశంపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేస్తూ 2018లో సుప్రీంకోర్టు చరిత్రాత్మక తీర్పు వెలువరించింది. ఈ వయసు మహిళలకు ఆలయంలోకి ప్రవేశం నిరాకరణ అంటరానితనంగా, రాజ్యాంగ అధికరణం 17కు ఉల్లంఘనగా ఉందని తీర్పులో అత్యున్నత న్యాయస్థానం అభివర్ణించింది. అయితే, ఆ తర్వాత ఈ తీర్పుపై సుప్రీం కోర్టులో పలు రివ్యూ పిటిషన్లు దాఖలయ్యాయి. ఫలితంగా ఈ అంశాన్ని విస్తృత ధర్మాసనానికి బదిలీ చేస్తూ 2019 నవంబరులో నాటి సీజేఐ జస్టిస్ రంజన్ గొగొయ్ నిర్ణయించారు. ఈ క్రమంలో సుప్రీం కోర్టులో విస్తృత రాజ్యాంగ ధర్మాసనం విచారణ చేపట్టి తీర్పును రిజర్వ్ చేసింది. ఈ ధర్మాసనంలో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్? సూర్యకాంత్‌తో పాటు జస్టిస్ బి.వి. నాగారత్న, జస్టిస్? ఎం.ఎం. సుందరేష్, జస్టిస్? అహ్సానుద్దీన్ అమానుల్లా, జస్టిస్ అరవింద్ కుమార్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసిహ్, జస్టిస్? ప్రసన్న బి. వరలే, జస్టిస్? ఆర్. మహాదేవన్, జస్టిస్? జోయ్?మాల్య బాగ్చి ఉన్నారు.



## సరైన దుస్తులు ధరించండి

ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఎమ్మెల్యే అనిల్ ఝా వత్స్‌పై ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గ ప్రజల ముందు, ముఖ్యంగా మహిళల సమక్షంలో ఆయన బనియన్, నిక్కరు ధరించి కూర్చున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో, ముఖ్యమంత్రి అసెంబ్లీ వేదికగా ఆయన ప్రవర్తనను తప్పుబట్టారు.

వాయువ్య ఢిల్లీలోని కిరారి నియోజకవర్గ ఎమ్మెల్యే అనిల్ ఝా, తన కార్యాలయంలో బనియన్, నిక్కరుతో కుర్చీలో కూర్చుని ఉండటం ఆ వీడియోలో కనిపిస్తోంది. ఒడిలో కాషాయ కండువా వేసుకుని, లక్ష్మీ యోజన పథకానికి సంబంధించిన పత్రాలపై ఆయన సంతకాలు చేస్తున్నారు. ఆ సమయంలో మహిళలతో సహా పలువురు ప్రజలు ఆయన చుట్టూ క్యూలో వేచి ఉన్నారు. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది.

సోమవారం అసెంబ్లీ వర్షాకాల సమావేశాల సందర్భంగా ఈ అంశాన్ని ప్రస్తావించిన ముఖ్యమంత్రి రేఖా గుప్తా, ఎమ్మెల్యే ప్రవర్తన సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. "మీ ప్రవర్తన అత్యంత విచారకరం. మహిళలు పత్రాలపై సంతకాలు చేయించుకోవడానికి వచ్చినప్పుడు కనీసం సభ్యతతో కూడిన వస్త్రధారణ ఉండాలి కదా" అని ఆమె మండిపడ్డారు. ప్రజాప్రతినిధిగా ఇలా వ్యవహరించడం ఆమోదయోగ్యం కాదని, ఆయన శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అయితే, ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యేలు సభలో నిరసన వ్యక్తం చేశారు.

## 'కేరళ' ఇకపై 'కేరళం'..



కేరళ రాష్ట్రం పేరును 'కేరళం'గా మారుస్తూ ప్రతిపాదించిన బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. మంగళవారం విపక్ష సభ్యుల నినాదాలు, నిరసనల మధ్య ఎటువంటి చర్చ లేకుండానే ఈ బిల్లును సభ మూజువాణి ఓటుతో ఆమోదించింది. ఫలితంగా రాష్ట్రం పేరు మార్పు ప్రక్రియలో మరో కీలక ఘట్టం పూర్తయింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా సభలో లేకపోవడంతో, ఆయన తరఫున హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ 'కేరళ (పేరు మార్పు) బిల్లు, 2026'ను ప్రవేశపెట్టారు. ఢిల్లీలో నిరసనకారులపై పోలీసుల చర్యలతో పాటు ఇతర కీలక అంశాలపై అమిత్ షా వివరణ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ విపక్షాలు ఆందోళన చేపట్టాయి. ఈ గందరగోళ పరిస్థితుల నడుమనే బిల్లుకు సభ ఆమోదం ముద్రవేసింది. మలయాళంలో తమ రాష్ట్రాన్ని 'కేరళం' అని పిలుస్తారని, అధికారికంగా కూడా అదే పేరును ఖరారు చేయాలని కేరళ శాసనసభ 2024 జూన్‌లో తీర్మానం చేసింది. ఈ ప్రతిపాదనకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిన అనంతరం, రాష్ట్రపతి ఈ ముసాయిదా బిల్లును రాష్ట్ర అసెంబ్లీకి పంపారు. 2026 జులైలో అసెంబ్లీ దీనికి ఏకగ్రీవంగా మద్దతు తెలిపింది. ఈ బిల్లు ఆమోదంతో రాజ్యాంగంలోని మొదటి షెడ్యూల్‌లో సవరణలు జరగనున్నాయి.

## భారత్‌లో అరుణాచల్ అంతర్భాగం.. మార్చడం ఎవరితరం కాదు: కేంద్రం




అరుణాచల్‌ప్రదేశ్ భారత్‌లో అంతర్భాగమని విదేశాంగ శాఖ మరోసారి స్పష్టం చేసింది. అది ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగంగానే ఉంటుందని పేర్కొంది. ఈ వాస్తవాన్ని మార్చడం ఎవరితరం కాదని తేల్చిచెప్పింది. అరుణాచల్‌లో 27 ప్రాంతాలకు భారత పేర్లను అధికారికంగా గుర్తించడంపై చైనా చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో భారత్ ఈ మేరకు స్పందించింది. విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. అరుణాచల్‌ప్రదేశ్ భారత్‌లో విడదీయలేని, అంతర్భాగమని పేర్కొన్నారు. ఈ విషయంలో ఎలాంటి సందేహాలకు తావులేదన్నారు. భారత నిర్ణయాన్ని 'చెల్లదు' అంటూ చైనా చేసిన ప్రకటనను పరోక్షంగా ప్రస్తావిస్తూ.. ఈ వాస్తవాన్ని ఎవరూ మార్చలేరని స్పష్టం చేశారు. భారత్–చైనా సంబంధాల్లో సరిహద్దు అంశాలు అత్యంత కీలకమైనవని జైస్వాల్ తెలిపారు. సరిహద్దుల్లో శాంతి, ప్రశాంతత కొనసాగడం రెండు దేశాల విస్తృత సంబంధాలకు ఎంతో ముఖ్యమన్నారు. సరిహద్దు పరిస్థితులు ద్వైపాక్షిక సంబంధాలపై ప్రభావం చూపుతాయని స్పష్టం చేశారు. ఆగస్టు 6న జరిగిన భారత్–చైనా సరిహద్దు వ్యవహారాల సంప్రదింపులు, సమన్వయ యంత్రాంగం 36వ సమావేశంలో వాస్తవాధీన రేఖ వెంట పరిస్థితిని సమీక్షించినట్లు తెలిపారు. సరిహద్దుల్లో శాంతి, ప్రశాంతత కొనసాగించాల్సిన అవసరాన్ని భారత్ మరోసారి నొక్కి చెప్పిందన్నారు. పెండింగ్ సమస్యల పరిష్కారానికి ఇప్పటికే ఉన్న దౌత్య, సైనిక మార్గాలను కొనసాగించాలని రెండు దేశాలు అంగీకరించినట్లు జైస్వాల్ తెలిపారు. డబ్ల్యూఎంసీసీ సమావేశాలు, స్థానిక కమాండర్ స్థాయి చర్చలు సహా ఇతర అంగీకరించిన మార్గాల ద్వారా సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామని చెప్పారు.

## మా డిమాండ్లలో ఎలాంటి మార్పు లేదు

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ప్రతిష్టంభన కొనసాగుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. విపక్షాలు తమ డిమాండ్లను మార్చులేదని అన్నారు. విద్యార్థులపై పోలీసుల చర్య, రామ మందిర విరాళాల వ్యవహారం, ప్రభుత్వ క్షమాపణ వంటి మూడు అంశాలపై తమ వైఖరిలో ఎలాంటి మార్పు లేదని స్పష్టం చేశారు. ఈ అంశాలపై ప్రభుత్వం పార్లమెంట్?లో స్పష్టమైన ప్రకటన చేసే వరకు వాటిని లేవనెత్తుతామని తెలిపారు. పార్లమెంట్ ప్రాంగణంలో మంగళవారం మీడియాతో మాట్లాడిన ఖర్గే ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.

"మేం మా లక్ష్యాన్ని మార్చుకోవడం లేదు. మొదటి నుంచే మా వైఖరి ఒకటే. మూడు నిర్దిష్ట అంశాలపై మేం సమాధానం కోరుతున్నాం. మొదటి అంశం విద్యార్థులపై జరిగిన లాఠీఛార్జి, కాల్పులకు సంబంధించినది. ఈ ఆదేశాలు ఎవరు ఇచ్చారు? అవి ఎలా జరిగిందో మేం తెలుసుకోవాలనుకుంటున్నాం. దీనిపై సభలో సమాధానం కావాలి. లాఠీఛార్జి వల్ల పలువురు విద్యార్థులు అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో పాలయ్యారు. 100 మందికిపైగా స్వల్పంగా గాయపడ్డారు. మరికొందరికి పెల్లెట్ గన్? గాయాలయ్యాయి. ఈ విషయంపై ప్రభుత్వం ప్రకటన చేయాలని కోరుతున్నాం. ఘటన జరిగి 18 రోజులు గడిచినా పూర్తి స్థాయి సమాధానం ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా లేదు. వారు కేవలం ఓ చిన్న ప్రకటన చేసి అంశాన్ని ముగించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఉంది. విద్యార్థులపై పోలీసుల చర్యతో పాటు రెండోది రామ మందిర విరాళాల చోరీ. ఇక మూడోది, క్షమాపణలు చెప్పాలి. ఈ మూడు డిమాండ్లు మొదటి నుంచే ఉన్నాయి. ఇప్పటికి కొనసాగుతున్నాయి. పరిష్కారం లభించే వరకు వాటిని విపక్షాలు లేవనెత్తుతాయి"

### ఝార్ఖండ్ అంశం వేరు

ఝార్ఖండ్‌లో జేపీఎస్?సీ–జేఎస్?ఎస్?సీ పరీక్షల అవకతవకలకు వ్యతిరేకంగా విద్యార్థులు చేస్తున్న ఆందోళనపై కాంగ్రెస్ వైఖరిని ప్రశ్నించడంపై కూడా ఖర్గే స్పందించారు. ఝార్ఖండ్ అంశం పూర్తిగా వేరే విషయమని చెప్పారు. వందలాది అంశాలుంటే వాటిన్నింటినీ ఒకేరోజు చర్చిస్తామా అని అన్నారు. ప్రతి సమస్యను ఒకేసారి సభలో ప్రస్తావించాలా అని ప్రశ్నించారు. ఒక్కో అంశాన్ని దాన్ని ప్రాధాన్యత సందర్భాన్ని బట్టి చర్చిస్తామని తెలిపారు. అంతకుముందు పార్లమెంట్? ప్రాంగణంలో ఝార్ఖండ్? విద్యార్థుల ఆందోళనపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ స్పందించారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఝార్ఖండ్‌లో నిరసన చేస్తున్న విద్యార్థులను కలిశారని తెలిపారు. అలాగే ఎన్?డీఏ ఎంపీలు చేసిన నిరసనపై స్పందిస్తూ, పార్లమెంట్? ప్రాంగణంలో ఇలా చేయడం మొదటిసారి చూస్తున్నానని వ్యాఖ్యానించారు. కనీసం వారిని ఇలా నిరసనకు దిగేలా చేశామని అన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంట్‌కు వచ్చి ప్రకటన చేయాలని ప్రియాంక గాంధీ డిమాండ్ చేశారు. విద్యార్థుల ఆందోళన, పోలీసుల చర్యలపై ప్రభుత్వం సభలో సమాధానం ఇవ్వాలని కోరారు.

### 'మోదీ, షా సభకు రావడం లేదు'

ఇక సోమవారం ఖర్గే కలిసి రాహుల్? గాంధీ మీడియా సమావేశంలో కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేశారు. పార్లమెంట్?లో ప్రతిష్టంభనకు ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షానే కారణమని ఆరోపించారు. సాధారణ అంశాలపై అమిత్ షా అభిప్రాయం వినడం తమకు అవసరం లేదని రాహుల్ గాంధీ అన్నారు. నిరసన చేస్తున్న విద్యార్థులపై పెల్లెట్ గన్ కాల్పులకు ఆదేశాలు ఇచ్చారా? లేదా? అనే విషయాన్ని హోంమంత్రి సభలో స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల నిరసనలు, పోలీసుల చర్యలపై చర్చకు అమిత్ షా సిద్ధంగా ఉన్నారని ప్రభుత్వం పేర్కొన్న నేపథ్యంలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు.

## ప్రతి ఇంటా త్రివర్ణ పతాకం..



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో ప్రజలు చురుగ్గా పాల్గొనాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఆగస్టు 15న ప్రతి ఇంటా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించాలని కోరారు. 'హర్ ఘర్ తిరంగా.. ఘర్ ఘర్ తిరంగా.. హర్ మన్ తిరంగా' అంటూ దేశ ప్రజల్లో స్ఫూర్తి నింపారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ రీల్‌ను షేర్ చేసుకున్న ప్రధాని.. ఆగస్టు 15ను గర్వంగా జరుపుకోవాలని సూచించారు. 'వికసిత్ భారత్' నిర్మాణానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయాలని పిలుపునిచ్చారు. "ప్రతి ఇంటా హర్ ఘర్ తిరంగాను ఓ వేడుకగా మార్చుకుందాం" అని పేర్కొన్నారు. ఇటీవల 'ఎక్స్' వేదికగానూ మోదీ 'హర్ ఘర్ తిరంగా'లో ఉత్సాహంగా పాల్గొనాలని ప్రజలను కోరారు. త్రివర్ణ పతాకం దేశ గర్వానికి ప్రతీక అని తెలిపారు. దేశం కోసం అత్యుత్తమంగా పనిచేయాలనే స్ఫూర్తిని అది అందిస్తుందని పేర్కొన్నారు. ఈ ఏడాది 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని 'వందేమాతరం' 150వ వార్షికోత్సవానికి అంకితం చేస్తున్నట్లు ప్రధాని తెలిపారు. దేశభక్తి, త్రివర్ణం పతాకంపై గర్వం, మాతృభూమిపై ప్రేమను చాటేలా కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్'లో భాగంగా ప్రారంభమైన 'హర్ ఘర్ తిరంగా' ద్వారా జాతీయ పతాకంతో ప్రజలకు మరింత వ్యక్తిగత అనుబంధం ఏర్పడేలా ప్రోత్సహిస్తున్నారు.

# డబుల్‌డెక్ కారిడార్ డీపీఆర్ రెడీ

**హైదరాబాద్ :** హైదరాబాద్?ముంబయి జాతీయ రహదారిలో చందానగర్?గంగారం వద్ద ఫ్లైఓవర్‌పై మెట్రో వయాడక్ట్ ఉండేలా డబుల్‌డెక్ డిజైన్‌ను ఔఊంఎ, ఊఓఖీఓ సంయుక్తంగా ఖరారు చేశాయి. మియాపూర్?పటాన్‌చెరు మెట్రో విస్తరణతో సమన్వయం చేసేందుకు ఈ నమూనాను ప్రతిపాదించారు. మరోవైపు ఎల్బీనగర్?హయత్‌నగర్‌లోనూ డబుల్‌డెక్ నిర్మించాలని మంత్రి కోమటిరెడ్డి కోరుతున్నారు. అయితే అక్కడ మెట్రో అలైన్‌మెంట్ ఇప్పటికే సర్వీస్ రోడ్డు వెంట ఖరారై,డీపీఆర్ కేంద్రానికి చేరడంతో మార్పులు చేస్తే ఆలస్యం, వ్యయం పెరుగుతాయని అధికారులు చెబుతున్నారు.హైదరాబాద్ నగరంలో రోడ్డు, మెట్రో మౌలిక వసతులను సమన్వయంతో అభివృద్ధి చేసేందుకు మరో కీలక అడుగు పడింది. నగరం నుంచి ముంబయి వైపు వెళ్లే జాతీయ రహదారి మార్గంలో చందానగర్?గంగారం ప్రాంతం వద్ద డబుల్‌డెక్ నిర్మాణానికి సంబంధించిన డిజైన్‌ను జాతీయ రహదారుల సంస్థ, హైదరాబాద్ మెట్రోరైలు లిమిటెడ్ సంయుక్తంగా ఖరారు చేసినట్లు తెలిసింది. ఈ మార్గంలో ఒకే కారిడార్‌లో రహదారి ఫ్లైఓవర్‌తో పాటు దాని పైన మెట్రో వయాడక్ట్ నిర్మించేలా డిజైన్ రూపొందించారు.ప్రస్తుతం మియాపూర్ నుంచి పటాన్‌చెరు వరకు మెట్రోరైలు విస్తరణకు ప్రతిపాదనలు ఉన్నాయి. ఇదే మార్గంలో ట్రాఫిక్ సమస్యలను తగ్గించేందుకు జాతీయ రహదారుల సంస్థ ఫ్లైఓవర్ల నిర్మాణాన్ని చేపడుతోంది. ఒకే ప్రాంతంలో భవిష్యత్తులో రోడ్డు ఫ్లైఓవర్, మెట్రో మార్గాలను వేర్వేరుగా నిర్మిస్తే భూసేకరణ, స్థల లభ్యత, నిర్మాణ వ్యయం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. దీంతో రెండు ప్రాజెక్టులను సమన్వయం చేసి డబుల్‌డెక్ రూపంలో నిర్మించాలనే ఆలోచనకు ప్రాధాన్యం లభించింది.ఫ్లైఓవర్ నిర్మించాల్సిన ప్రాంతాల్లో భవిష్యత్తులో మెట్రో విస్తరణ ఉంటే ముందుగానే డబుల్‌డెక్ నమూనాను పరిగణనలోకి తీసుకోవాలని కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ గతంలో సూచించారు. కింద రహదారి వాహనాల కోసం ఫ్లైఓవర్, దాని పైన మెట్రో వయాడక్ట్ ఉండే విధంగా ఈ నిర్మాణం ఉంటుంది. నాగ్‌పూర్‌లో ఇలాంటి డబుల్‌డెక్ కారిడార్‌ను దేశంలోనే తొలిసారిగా నిర్మించారు. ఒకే మార్గంలో రెండు రవాణా





వ్యవస్థలకు స్థలం కల్పించడం ద్వారా భూసేకరణ అవసరాన్ని తగ్గించడంతో పాటు నగరాల్లో పరిమిత స్థలాన్ని సమర్థంగా వినియోగించుకోవచ్చన్నది ఈ నమూనా ఉద్దేశమని అధికారులు చెబుతున్నారు.ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు జాతీయ రహదారిపై ఫ్లైఓవర్ల నిర్మాణానికి ప్రతిపాదనలు ఉన్నాయి. ఈ మార్గంలోనూ డబుల్‌డెక్ నిర్మించాలని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పట్టుబడుతున్నారు. అయితే చందానగర్?గంగారం మార్గంతో పోలిస్తే ఇక్కడ పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. ఎల్బీనగర్?హయత్‌నగర్ మెట్రో విస్తరణకు సంబంధించిన అలైన్‌మెంట్‌ను ఇప్పటికే సర్వీస్ రహదారి వెంబడి ప్రతిపాదించారు. దీనికి సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదికలు కూడా కేంద్ర ప్రభుత్వానికి పంపించారు. ఇప్పుడు ఈ అలైన్‌మెంట్‌ను మార్చి ఫ్లైఓవర్‌పై మెట్రోను ఏర్పాటు చేసేలా డబుల్‌డెక్ నమూనాను అమలు చేస్తే ఇప్పటికే సిద్ధం చేసిన డీపీఆర్‌లో మార్పులు చేయాల్సి ఉంటుంది.డీపీఆర్‌లో మార్పులు, కొత్త డిజైన్, సాంకేతిక పరిశీలనలు, అనుమతుల ప్రక్రియ కారణంగా ప్రాజెక్టు అమలులో జాప్యం జరిగే అవకాశం ఉందని మెట్రోరైలు అధికారులు మంత్రికి వివరించినట్లు సమాచారం. అదనంగా నిర్మాణ వ్యయం కూడా పెరిగే అవకాశముందని అధికారులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే ప్రతిపాదించిన మెట్రో అలైన్‌మెంట్‌ను కొనసాగిస్తే పనులను వేగంగా ముందుకు తీసుకెళ్లే అవకాశం ఉంటుందని వారు సూచించినట్లు తెలిసింది.మరోవైపు హైదరాబాద్ మెట్రో రెండోదశకు కేంద్ర అనుమతులు త్వరలో వచ్చే అవకాశం ఉందన్న ఆశాభావం ప్రభుత్వ వర్గాల్లో వ్యక్తమవుతోంది. మరో రెండు నెలల్లో రెండోదశకు సంబంధించిన అనుమతులు వస్తాయని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆశాభావం వ్యక్తం చేసిన నేపథ్యంలో, మెట్రో మార్గాల తుది అలైన్‌మెంట్, ఫ్లైఓవర్లతో సమన్వయం వంటి అంశాలు కీలకంగా మారాయి. భవిష్యత్తులో ట్రాఫిక్ పెరుగుదలను దృష్టిలో పెట్టుకుని రహదారి, మెట్రో ప్రాజెక్టులను సమగ్రంగా ప్రణాళిక చేయాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు

# 71 లక్షల మంది ఓట్ల తొలగింపు..

## ముగిసిన ఎస్ఐఆర్ డెడ్‌లైన్.. తుది జాబితాపై తీవ్ర ఉత్కంఠ!

**హైదరాబాద్ :** తెలంగాణలో ఎస్ఐఆర్ ప్రక్రియ ముగిసింది. రాష్ట్రంలోని 3.38 కోట్ల మంది ఓటర్లలో దాదాపు 71 లక్షల మంది ఓటర్లు అన్‌కలెక్టబుల్ కేటగిరీలో ఉన్నట్లు తేలింది. ఇందులో సగానికి పైగా హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లోనే ఉన్నట్లు వెల్లడైంది. ఇక నేటితో ఎస్ఐఆర్ గడువు ముగియడంతో ఇప్పుడు ఫారాల పరిశీలన, ధ్రువీకరణ అనంతరం తుది ఓటర్ల జాబితా ఎలా ఉండబోతోందన్న దానిపై సర్వత్రా తీవ్ర ఉత్కంఠ నెలకొంది.తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో కీలక ఘట్టం ముగిసింది. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించేందుకు ఇచ్చిన గడువు ముగిసింది. దీంతో రాష్ట్రంలో దాదాపు 71 లక్షల మంది ఓటర్ల వివరాలపై ఇప్పుడు తీవ్ర ఆసక్తి నెలకొంది. ఈ ఓటర్లను అన్‌కలెక్టబుల్ కేటగిరీలో గుర్తించిన నేపథ్యంలో.. తుది ఓటర్ల జాబితాలో వీరి పేర్లు కొనసాగుతాయా లేక తొలగిస్తారా అనేది కీలకంగా మారింది. తెలంగాణలో మొత్తం 3.38 కోట్ల మంది ఓటర్లు ఉండగా.. సుమారు 70.8 లక్షల మంది ఓటర్లకు సంబంధించిన ఎన్యూమరేషన్ ఫారాలు అందుబాటులో లేని లేదా సేకరించలేని కేటగిరీలో ఉన్నట్లు తాజా గణాంకాలు వెల్లడించాయి.ఈ సంఖ్య రాష్ట్రంలోని మొత్తం ఓటర్లలో దాదాపు 21 శాతానికి సమానమని ఎన్నికల సంఘం గణాంకాలు పేర్కొంటున్నాయి. వీరిలో సుమారు 9.1 లక్షల మంది మరణించినవారు ఉండగా.. 10.3 లక్షల మంది గైర్హాజరు లేదా ఆచూకీ లభించని వారిగా గుర్తించారు. మరో 43 లక్షల మంది శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు తరలిపోయినట్లు.. 6.6 లక్షల మంది డూప్లికేట్ ఓటర్లుగా గుర్తించినట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు.ఇప్పటికే అన్‌కలెక్టబుల్ కేటగిరీలోకి వచ్చే ఓటర్ల పేర్లను తొలగించే ప్రక్రియ ఉంటుందని తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి సీ. సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. అయితే గడువు ముగియగా.. ప్రక్రియ పూర్తి అయ్యే సమయానికి మరిన్ని ఎన్యుమరేషన్ ఫారాలు అందే అవకాశం ఉండటంతో తుది తొలగింపు సంఖ్యలో మార్పు రావచ్చని భావిస్తున్నారు. ఆగస్ట్ 9వ తేదీ నాటికి సుమారు 3.2 లక్షల ఫారాలు మాత్రమే డిజిటలైజ్ కావాల్సి ఉండగా.. మిగిలిన ప్రక్రియను అధికారులు పూర్తి చేయనున్నారు.ఎస్ఐఆర్‌లో అత్యధికంగా అన్‌కలెక్టబుల్ ఫారాలు నమోదైన ప్రాంతంగా గ్రేటర్ హైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంతం నిలిచింది. హైదరాబాద్,



మేడ్చల్-మల్కాజ్‌గిరి, రంగారెడ్డి జిల్లాలు కలిపి సుమారు 41.5 లక్షల అన్‌కలెక్టబుల్ ఫారాలు నమోదు అయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 70.8 లక్షలతో పోలిస్తే ఇవి దాదాపు 58.6 శాతానికి సమానం.ఈ ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా పట్టణ ప్రాంతాల్లో ఓటర్ల వివరాలను సేకరించడంలో అనేక ఇబ్బందులు ఎదురైనట్లు తెలుస్తోంది. అద్దె ఇళ్లలో ఉండేవారు తరచూ ఇళ్లను మార్చడం.. శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిపోవడం.. మూసివేసిన ఇళ్లు, గేటెడ్ కమ్యూనిటీల్లో ఓటర్లను గుర్తించడం కష్టంగా ఉండటం, మరణించిన ఓటర్ల పేర్లు కొనసాగడం వంటి కారణాలు అన్‌కలెక్టబుల్ కేసులు పెరగడానికి కారణాలుగా కనిపిస్తున్నాయి.మరోవైపు ఉత్తర, పశ్చిమ తెలంగాణలో ఓటర్ల వివరాల్లో అనామలీస్ (వివరాల్లో తేడా ఉండటం) శాతం ఎక్కువగా నమోదైంది. జిల్లా స్థాయిలో ఆదిలాబాద్‌లో 28.5 శాతం ఓటర్ల వివరాల్లో అనామలీస్ గుర్తించారు. నిజామాబాద్‌లో 27.4 శాతం, నిర్మల్‌లో 26.1 శాతం, మెదక్‌లో 24.6 శాతం, కామారెడ్డిలో 23.9 శాతం, సంగారెడ్డిలో 23.8 శాతం నమోదు అయ్యాయి. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా చూస్తే ఆదిలాబాద్‌లో 30.4 శాతం అనామలీస్‌తో అత్యధికంగా ఉండగా.. నారాయణఖేడ్‌లో 29.3 శాతం, నిజామాబాద్ అర్బన్‌లో 28.4 శాతం, షాద్‌నగర్‌లో 28.3 శాతం, నిర్మల్‌లో 28.29 శాతం, నిజామాబాద్ రూరల్‌లో 28.1 శాతం నమోదయ్యాయి.ఈ ఎస్ఐఆర్ ప్రక్రియలో ఇప్పటివరకు సుమారు 2.64 కోట్ల ఎన్యూమరేషన్ ఫారాలను డిజిటలైజ్ చేసి.. బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) ధ్రువీకరించినట్లు తాజా గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇది రాష్ట్రంలోని మొత్తం ఓటర్లలో 78.1 శాతానికి సమానం. ఎన్యూమరేషన్ ఫారాల సమర్పణకు గడువు ముగియడంతో ఇప్పుడు అధికారుల తదుపరి చర్యలపై దృష్టి నెలకొంది. ఇప్పటికే అందిన ఫారాల పరిశీలన, డేటా ధ్రువీకరణ, అభ్యంతరాలు-దరఖాస్తుల పరిశీలన వంటి ప్రక్రియల తర్వాతే తుది ఓటర్ల జాబితాలో ఎలాంటి మార్పులు చోటుచేసుకుంటాయన్నది స్పష్టమవుతుంది.మరీ ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్‌లో భారీగా అన్‌కలెక్టబుల్ కేసులు.. ఉత్తర-పశ్చిమ తెలంగాణలో అధిక అనామలీస్ నమోదైన నేపథ్యంలో.. ఎస్ఐఆర్ తుది ఫలితాలు రాష్ట్ర ఓటర్ల జాబితాపై గణనీయమైన ప్రభావం చూపే అవకాశం ఉందని అర్థమవుతోంది. ప్రస్తుతం 71 లక్షలుగా ఉన్న అన్‌కలెక్టబుల్ ఓటర్ల సంఖ్యలో చివరకు ఎంతమంది పేర్లు తొలగింపునకు గురవుతాయన్నదే ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది.

# రీల్ టీచర్స్....

**ఖమ్మం :** ఆమె పేరు గౌతమి రాథోడ్. పేరుకు తగ్గట్టుగానే అందంగా ఉంటుంది. గొంతు కూడా శ్రావ్యంగా ఉంటుంది. పైగా గవర్నమెంట్ టీచర్. రీల్స్ చేయడం ఆమె చాలా ఇంట్రెస్ట్. తాను పనిచేస్తున్న స్కూల్లో రీల్స్ చేసేది.రీల్స్ ద్వారా ఆమె సోషల్ మీడియాలో విపరీతంగా పాపులారిటీ సంపాదించుకుంది. సెలబ్రిటీ అయిపోయింది. అనుసరించే వారు కూడా భారీగా ఉండటంతో ఆమె రేంజ్ పెరిగిపోయింది. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ.. వచ్చిన ఫేమ్ ద్వారా ఆమె కొన్ని ప్రవేట్ సంస్థలకు ప్రచారం చేస్తున్నట్టు విద్యాశాఖకు ఫిర్యాదులు అందాయి. దీంతో విద్యాశాఖ అధికారులు రంగంలోకి దిగారు. విచారణ నిర్వహించారు. ఆమెను సస్పెండ్ చేశారు.ఇటీవల ఆమెకు పోస్టు లభించింది. విధుల్లోకి వెళ్లాల్సిన ఆమె సోషల్ మీడియా ద్వారా ఒక వీడియో రిలీజ్ చేశారు. తన ఉద్యోగానికి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. ఆమె నిర్ణయం ఒక రకంగా సంచలనం కలిగించింది. ఆమె రీల్స్ చేస్తున్నప్పుడు తోటి ఉద్యోగులు హేళనకు గురిచేసారట. ఆమెను ఇబ్బంది పెట్టారట. తట్టుకోలేక కష్టపడి సాధించిన ఉద్యోగాన్ని వదులుకున్నానని గౌతమి సోషల్ మీడియాలో ఒక వీడియో విడుదల చేసింది. తాను స్కూల్లో.. విద్యార్థులకు పాఠాలు చెప్పే సమయంలో ఎటువంటి రీల్స్ చేయలేదని ఆమె స్పష్టం చేసింది. ఒకవేళ తాను అలా రీల్స్ చేసి ఉంటే విద్యార్థులు లేదా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు తనమీద ఫిర్యాదు చేసి ఉండేవారు కదా అంటూ ఆమె ప్రశ్నించారు.అప్పట్లో గౌతమి మీద విద్యాశాఖ సస్పెన్షన్ వేటు వేసినప్పుడు.. దానిని తొలగించాలని ఆమె ఏకంగా ఆరు నెలల పాటు విద్యాశాఖ కార్యాలయం చుట్టూ తిరిగింది. చైతన్య జై ని ఆమెను కనీసం పట్టించుకోలేదు. తనను మనిషిలా కూడా చూడలేదని గౌతమి తన సెల్ఫీ వీడియోలో వాపోయింది. ఒక దశలో చైతన్య ఆమెను ఉద్దేశించి నువ్వు నా దగ్గరికి రావద్దు.. వెళ్లిపో అంటూ గట్టిగా కేకలు వేశారని గౌతమి సోషల్ మీడియాలో వాపోయింది. తన మీద ఆరు నెలలపాటు సస్పెన్షన్ వేటి వేసినప్పుడు తోటి ఉపాధ్యాయులు.. ఉపాధ్యాయ సంఘాలు కనీసం అండగా నిలబడలేదని గౌతమి వాపోయింది.సరిగ్గా 6 నెలల క్రితం గౌతమి గురించి తెలంగాణ వ్యాప్తంగా చర్చ నడిచింది. రీల్స్ టీచర్గా ఆమె పేరు పొందింది. అయితే వచ్చిన పేరును ఆమె ఒక ప్రైవేట్ సంస్థ ప్రమోషన్ కోసం ఉపయోగించుకుంది. అందువల్ల విద్యాశాఖ అధికారులు ఆమె వ్యవహరించిన తీరును తీవ్రంగా తప్పుపట్టారు. అంతేకాదు ఆమెను సస్పెన్షన్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. అప్పట్లో ఈయన వ్యవహారం తెలంగాణ వ్యాప్తంగా సంచలనంగా మారింది. చివరికి ఆమె తన ఉద్యోగానికి రాజీనామా చేయాల్సి వచ్చింది.

## ప్రతి అర్హుడికీ ఆహార భద్రత

-మొదటిపేజీ తరువాయి

పర్యటన, బహిరంగ సభ ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు.

రాష్ట్రంలో ప్రస్తుతం 1,06,28,092 ఆహార భద్రత కార్డుల ద్వారా 3.43 కోట్ల మంది లబ్ధిదారులు ఆహార భద్రత పరిధిలో ఉన్నారని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రతి అర్హుడైన లబ్ధిదారుడికి నెలకు ఆరు కిలోల సన్నబియ్యాన్ని ఉచితంగా ప్రభుత్వం అందిస్తోందన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ప్రవేశంతో ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకత, సామర్థ్యం, లబ్ధిదారుల సౌలభ్యం మరింత పెరుగుతాయని చెప్పారు.

**ఏడాదిన్నరలో 16.32 లక్షల కొత్త కార్డులు**

2025 జనవరి 26 నుంచి ఇప్పటి వరకు 16,32,810 కొత్త ఆహార భద్రత కార్డులను జారీ చేసి, వాటి ద్వారా 61,08,544 మంది లబ్ధిదారులకు ఆహార భద్రత కల్పించినట్లు మంత్రి వెల్లడించారు. ఆగస్టు 2026 నాటికి రాష్ట్రంలో మొత్తం ఆహార భద్రత కార్డుల సంఖ్య 1.06 కోట్లకు చేరిందన్నారు. తెలంగాణలో ఆహార భద్రత కార్యక్రమం ఏ స్థాయిలో కొనసాగుతోందో ఇందుకు ప్రభుత్వం చేస్తున్న వ్యయమే నిదర్శనమన్నారు. రేషన్ బియ్యం కోసం ఏటా సుమారు రూ.14 వేల కోట్లు, రైతుల నుంచి ధాన్యం కొనుగోలుకు మరో రూ.20 వేల కోట్ల వరకు ప్రభుత్వం వెచ్చిస్తోందని తెలిపారు.

**లబ్ధిదారుడికి ఇబ్బంది కలగొద్దు**

సంగారెడ్డి కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల తరలింపు, సీటింగ్, భద్రత, కార్డుల పంపిణీతో పాటు ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ప్రతి అంశాన్ని ముందుగానే పకడ్బందీగా ప్రణాళిక చేయాలన్నారు. కార్యక్రమానికి సంబంధించిన మినిట్-టు-మినిట్ షెడ్యూల్ సిద్ధం చేసి నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని సూచించారు. సమాజంలోని వివిధ వర్గాలకు ప్రాతినిధ్యం వహించే వాస్తవ లబ్ధిదారులను గుర్తించి ముఖ్యమంత్రి చేతుల మీదుగా స్మార్ట్ రేషన్ కార్డులు అందించాలని చెప్పారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా కార్డుల పంపిణీలో లబ్ధిదారుల గుర్తింపును ధ్రువీకరించి, పూర్తి పారదర్శకతతో కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మిగిలిన జిల్లాల్లో నిర్వహించే కార్యక్రమాలకు సంబంధించి కలెక్టర్లకు స్పష్టమైన మార్గదర్శకాలు పంపాలని, అవసరమైన వ్యయంపై ముందుగానే స్పష్టత ఇవ్వాలని పౌర సరఫరాల శాఖ అధికారులకు సూచించారు.

**'ప్రతి అర్హుడికీ ఆహార భద్రతే లక్ష్యం'**

"తెలంగాణలో 1.06 కోట్ల ఆహార భద్రత కార్డుల ద్వారా 3.43 కోట్ల మంది ప్రజలకు ఆహార భద్రత కల్పిస్తున్నాం. ప్రతి అర్హుడికి నెలకు ఆరు కిలోల సన్నబియ్యాన్ని ఉచితంగా అందిస్తున్నాం. ఇంత భారీ సంక్షేమ కార్యక్రమాన్ని మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా లబ్ధిదారుడి చెంతకు తీసుకెళ్లడమే స్మార్ట్ రేషన్ కార్డుల లక్ష్యం" అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ ఆహార భద్రత కార్యక్రమం విస్తృతిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి అధికారులను ఆదేశించారు. 1.06 కోట్ల కార్డులు--3.43 కోట్ల లబ్ధిదారులు--ఉచిత సన్నబియ్యం వంటి కీలక అంశాలతో ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాతో పాటు షార్ట్ వీడియోలు, రీల్స్ ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు. ఆగస్టు 15 నాటికి అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి, సంగారెడ్డి రాష్ట్రస్థాయి కార్యక్రమంతో పాటు 33 జిల్లాల్లో జరిగే పంపిణీ కార్యక్రమాలను క్రమశిక్షణతో, పారదర్శకంగా, నిర్వహించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

## భారీ పెట్టుబడులే లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. గత ఏడాది సదస్సు తర్వాత తెలంగాణకు వచ్చిన పెట్టుబడులు, వాటి పురోగతిపై వివరాలతో నివేదిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. గత అనుభవాలను పరిగణనలోకి తీసుకుని మరిన్ని పెట్టుబడులు సాధించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ఇదే సమావేశంలో హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2 పనులపైనా సీఎం సమీక్షించారు. పాతబస్తీలో ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు 7.5 కిలోమీటర్ల మార్గంలో రోడ్డు విస్తరణ పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. మెట్రో పనులకు టెండర్ల ప్రక్రియ ప్రారంభించాలని సూచించారు. పెండింగ్ భూసేకరణను పూర్తి చేసి విస్తరణ ప్రణాళికలను ఖరారు చేయాలని చెప్పారు. హైదరాబాద్ మెట్రోలో పెరుగుతున్న ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా అదనపు కోచ్‌లు సమకూర్చుకోవాలని అధికారులను ఆదేశించారు. పాతబస్తీ మెట్రో మార్గంలో అనుసరించాల్సిన సాంకేతికతపై ఢిల్లీ మెట్రో అధికారులతో సంప్రదించాలని సూచించారు.

## నెత్తురోడిన రహదారి

-మొదటిపేజీ తరువాయి

ఏరియా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతులు కర్ణాటకలోని బీదర్ జిల్లా రాజగిరికి చెందిన వ్యవసాయ మహిళా కూలీలుగా గుర్తించారు. ప్రమాద సమయంలో ఆటోలో డ్రైవర్ సహా మొత్తం 12 మంది ఉన్నారు. ప్రమాద సమయంలో ఆటో డ్రైవర్‌తో పాటు 11 మంది మహిళా కూలీలు ఉన్నారు. ప్రతిరోజు కూలి పని కోసం జహీరాబాద్ పరిసర ప్రాంతాలకు వస్తుంటారని స్థానికులు తెలిపారు. జహీరాబాద్‌లో కూలీ పనులకు వచ్చి తిరిగి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

**పత్తి కలుపుతీతకు వచ్చిన మహిళలు**

మృతులు రేఖ, శ్రీదేవి, కవిత, రేష్మా, ఆటో డ్రైవర్ దేవదాస్‌గా గుర్తించారు. నిర్మల, నిఖిత, తుల్చమ్మ, చంద్రకళ, రాధిక, శిల్ప, శోభ గాయపడ్డారు. బాధితులు కర్ణాటకలోని బీదర్ జిల్లా రాజగిరికి చెందిన మహిళా కూలీలుగా గుర్తించారు. కూలీ పని కోసం కర్ణాటక నుంచి తెలంగాణకు వచ్చారు. మునిపల్లి మండలంలోని బూదేరలో పత్తి కలుపుతీతకు మహిళా కూలీలు వచ్చారు. రోజులాగే వచ్చి పనిముగించుకుని తిరిగివెళ్తుండగా రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం సత్వార్ గ్రామ సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు.

**మరో ఘటనలో ఇద్దరు మృతి**

మరో రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. కోహీర్ మండలం వెంకటాపూర్ కూడలి సమీపంలో 65వ నంబరు జాతీయ రహదారిపై ఓ కారు రోడ్డు డివైడర్ పైనుంచి అవతల వైపు ఎగిరి పడింది. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందారు. నాలుగు వాహనాలు ధ్వంసమయ్యాయి. పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు.

## గోదావరి నీరు చాలా కాస్ట్‌లీ గురూ!

-మొదటిపేజీ తరువాయి

ఖమ్మం చేర్చేందుకు రూ.కోట్లు ఖర్చువుతున్న నేపథ్యంలో వాటిని సక్రమంగా వినియోగించుకోవాల్సిన బాధ్యత ఇప్పుడు అందరిపైనా ఉంది. జులై 7వ తేదీ అర్ధరాత్రి అశ్వాపురం మండలం బీజీ కొత్తూరు వద్ద ప్రధాన పంప్‌హౌస్‌లోని ఓ మోటారును ప్రారంభించారు. అక్కడి నుంచి నీటిని ఎత్తి కాలువలో పోయగా ములకలపల్లి మండలం వీకే రామవరానికి గోదావరి జలాలు చేరుకున్నాయి. ఇక్కడ పంప్‌హౌస్‌లో ఓ మోటారు, తర్వాత ములకలపల్లి మండలం కమలాపురం పంప్ హౌస్‌లో ఓ మోటార్‌ను ప్రారంభించారు. మెయిన్ కెనాల్ ద్వారా జూలూరుపాడు వరకు చేరుకున్న గోదావరి జలాలు రాజీవ్ లింక్ కాలువ ద్వారా వివిధ దశల్లో సాగర్ కాల్వలోకి, వైరా జలాశయం, లంకాసాగర్‌కు చేరుకున్నాయి. మధ్యలో మధిర బ్రాంచి కాలువకు వదిలారు. ఏన్కూరు నుంచి ఖమ్మం సమీపంలోని సాగర్ కాలువ డీప్‌కట్ వరకు తీసుకొచ్చి పలు గ్రామాల్లోని చెరువులను నింపారు.


**సాగర్ ఆయకట్టులో వరి నాట్లు**

గోదావరి జలాలు భారీ ఎత్తున రావటం, కొద్దిగా వర్షాలు కురవటంతో కల్లూరు, పెనుబల్లి, తల్లాడ, వేంసూరు మండలాల్లో సాగర్ ఆయకట్టులో చాలా మంది రైతులు వరి నాట్లు వేశారు. ప్రభుత్వం వరి వద్దన్నా తమ భూముల్లో వేరే పంటలు వేసుకునే సౌకర్యం లేదని రైతులు చెబుతున్నారు. అధికారులు మాత్రం సాగుకు ససేమిరా అని ప్రస్తుతం పంటలకు నీటి విడుదల లేదని చెబుతున్నారు. జులై 31 వరకు నిర్విరామంగా 24 రోజుల పాటు సీతారామా ప్రాజెక్టు మోటార్లు నడిచి నీటిని ఎత్తిపోసి 3.1 టీఎంసీ నీటిని తరలించాయి. ఈ మేరకు భద్రాద్రి నీటి పారుదల శాఖ చీఫ్ ఇంజినీర్ శ్రీనివాస రెడ్డి వివరాలను ఈటీవీ భారత్?కు తెలిపారు. "ఎల్‌నినో పరిస్థితులు వచ్చే ఏడాది జులై వరకు ఉంటాయని సైంటిస్టులు చెబుతున్నారు. రానున్న రోజుల్లో నీటి ఎద్దడి మరింత పెరిగే అవకాశం ఉంది.

మన తొలివెలుగు

# ఖరీఫ్ కోలుకుంది... మరి రబీ

ఎల్‌నినో బలపడుతోంది.. జూన్‌లో వర్షాలు దారుణంగా పడిపోయాయి.. ఖరీఫ్ సాగు గతేడాదితో పోలిస్తే భారీగా వెనుకబడింది. దీంతో ఈ ఏడాది పంటల దిగుబడిపై ఆందోళన మొదలైంది. కానీ జూలైలో పరిస్థితి అనూహ్యంగా మారిపోయింది. నైరుతి రుతుపవనాలు ఒక్కసారిగా పుంజుకోవడంతో వర్షాలు ఊపందుకున్నాయి. ఫలితంగా ఖరీఫ్ సాగు లోటు బాగా తగ్గింది.. ముఖ్యంగా రబీ పంటలపై ఎల్‌నినో ప్రభావం ఉండే అవకాశం ఆందోళన కలిగిస్తోంది.ఈ ఏడాది నైరుతి రుతుపవనాల ప్రారంభం వ్యవసాయ రంగానికి నిరాశ కలిగించింది. ఎల్‌నినో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలను మాత్రమే మార్చదు. వాతావరణంలోని గాలి, పీడన వ్యవస్థలపై కూడా ప్రభావం చూపుతుంది. అయితే ఈ ప్రభావం వెంటనే కనిపించదు. సాధారణంగా ఒకటి నుంచి రెండు నెలల ఆలస్యం ఉండొచ్చు. అందువల్ల జూలైలో వర్షాలు బాగా పడ్డాయని ఎల్‌నినో ప్రభావం ముగిసిపోయిందని భావించడం తప్పు. రుతుపవనాలపై దాని ప్రతికూల ప్రభావం ముందుముందు కనిపించే అవకాశం ఉంది.ఎల్‌నినో బలపడితే ఉష్ణోగ్రతలు కూడా పెరిగే అవకాశం ఉంటుంది. అదే జరిగితే రబీ సీజన్ పంటలపై ప్రభావం పడొచ్చు. ముఖ్యంగా గోధుమ, ఆవాలు, బంగాళాదుంప వంటి పంటలకు తక్కువ వ్యవధి ఉండే వేడి శీతాకాలం అనుకూలం కాదు. అంటే ఈ ఏడాది ఖరీఫ్ పంటలు అనుకున్నంత దెబ్బతినకపోయినా.. రబీ సీజన్‌లో అసలు సవాలు ఎదురయ్యే అవకాశం ఉంది.వ్యవసాయానికి వాతావరణ ముప్పుతో పాటు ప్రపంచ మార్కెట్లలో ఆహార ధరల పరిస్థితి కూడా భారత్‌కు సవాలుగా మారుతోంది. ఐక్యరాజ్యసమితి ఆహార, వ్యవసాయ సంస్థ (ఎఫ్ఏఓ) ఆహార ధరల సూచీ జూలైలో 131.1 పాయింట్లకు చేరింది. ఇది జూన్‌తో పోలిస్తే పెరుగుదల మాత్రమే కాదు.. మూడున్నరేళ్ల గరిష్ఠ స్థాయికి చేరిన సూచీ. అయితే ఈ పెరుగుదలలో ప్రధాన పాత్ర పోషించింది వంటనూనెల ధరలు. జూలైలో ఎఫ్ఏఓ వెజిటబుల్ ఆయిల్స్ ఇండెక్స్ ఏడాది ప్రాతిపదికన 17.3 శాతం పెరిగింది. 2022 జూన్ తర్వాత ఇదే అత్యధిక స్థాయి.అంతర్జాతీయంగా పెట్రోలియం ధరలు పెరిగితే.. పామాయిల్, రేప్‌సీడ్ ఆయిల్, సోయాబీన్ ఆయిల్ వంటి వంటనూనెలను బయోఫ్యూయల్ తయారీలో ఉపయోగించేందుకు ప్రోత్సాహం పెరుగుతుంది. దీంతో ఆహార అవసరాలకు అందుబాటులో ఉండే నూనెలపై ఒత్తిడి పెరిగి ధరలు మరింత పెరిగే అవకాశం ఉంటుంది.జూన్‌లో దేశవ్యాప్తంగా సాధారణ దీర్ఘకాల సగటు వర్షపాతం (ఎల్‌పీఏ) కంటే 38 శాతం తక్కువ వర్షాలు నమోదయ్యాయి. సాధారణంగా జూన్‌లో సుమారు మూడు అల్పపీడన వ్యవస్థలు ఏర్పడి వర్షాలను తీసుకొస్తాయి. అవి సగటున 11 రోజుల పాటు ప్రభావం చూపుతాయి. కానీ ఈ ఏడాది జూన్‌లో ఒక్క అల్పపీడన వ్యవస్థ కూడా ఏర్పడలేదు. దీంతో 1901 తర్వాత దేశంలో అత్యంత తక్కువ వర్షపాతం నమోదైన జూన్ నెలల్లో ఇది ఆరో స్థానంలో నిలిచింది. ఇంతటి లోటు వర్షపాతం నమోదైన సమయంలో ఎల్‌నినో ఇంకా బలహీన–మోస్తరు దశలోనే ఉండటం గమనార్హం.వర్షాలు ఆలస్యం కావడంతో పంటల సాగు కూడా మందగించింది. జూలై 6 నాటికి దేశంలో ఖరీఫ్ పంటలు కేవలం 350.85 లక్షల హెక్టార్లలో మాత్రమే సాగయ్యాయి. గత ఏడాది ఇదే సమయానికి 442.80 లక్షల హెక్టార్లలో పంటలు సాగయ్యాయి. అంటే సాగు విస్తీర్ణం గతేడాదితో పోలిస్తే 20.8 శాతం తక్కువగా ఉంది. నూనెగింజల విషయంలో లోటు మరింత ఎక్కువగా ఉండగా.. పప్పుధాన్యాల్లో 21.8 శాతం, పత్తిలో 23 శాతం వరకు సాగు తగ్గింది. నూనెగింజలు, పప్పుధాన్యాలు, పత్తి వంటి పంటల విషయంలో సాగు తగ్గితే దేశీయ ఉత్పత్తిపై ప్రభావం పడటంతో పాటు దిగుమతులపై ఆధారపడాల్సిన పరిస్థితి పెరుగుతుంది.ఎల్‌నినో జూలైలో బలహీన–మోస్తరు స్థాయి నుంచి మోస్తరు–బలమైన స్థాయికి చేరినా.. నైరుతి రుతుపవనాలు మాత్రం బలంగా పుంజుకున్నాయి. జూలైలో సాధారణంగా మూడు అల్పపీడన వ్యవస్థలు ఏర్పడాల్సి ఉండగా.. ఈసారి నాలుగు అల్పపీడన వ్యవస్థలు ఏర్పడ్డాయి. అంతేకాదు.. ఇవి నెమ్మదిగా కదలడంతో ఎక్కువ కాలం వర్షాలను కురిపించాయి. సాధారణంగా అల్పపీడన వ్యవస్థల ప్రభావం సుమారు 14 రోజులు ఉండగా.. జూలైలో ఇది దాదాపు 24 రోజులకు చేరింది. దీంతో జూలైలో దేశవ్యాప్తంగా వర్షపాతం సాధారణం కంటే 2.4 శాతం ఎక్కువగా నమోదైంది. ఇది భారత వాతావరణ విభాగం  అంచనాలకు కూడా భిన్నంగా ఉండటం విశేషం. జూలైలో వర్షాలు సాధారణం కంటే తక్కువగా ఉండే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. కానీ వాస్తవ పరిస్థితి అందుకు భిన్నంగా మారింది.జూలై చివరి నాటికి దేశంలో ఖరీఫ్ పంటల సాగు విస్తీర్ణం 894.22 లక్షల హెక్టార్లకు చేరింది. గతేడాది ఇదే సమయంతో పోలిస్తే ఇప్పుడు సాగు విస్తీర్ణం కేవలం 2.9 శాతం మాత్రమే తక్కువగా ఉంది. అంటే జూన్‌లో 20.8 శాతంగా ఉన్న సాగు లోటు.. జూలై చివరికి కేవలం 2.9 శాతానికి తగ్గిపోయింది. పప్పుధాన్యాల్లో సాగు లోటు 6.3 శాతానికి, పత్తిలో 2.4 శాతానికి తగ్గింది. నూనెగింజల సాగు మాత్రం గతేడాది స్థాయిని కూడా అధిగమించింది. ముఖ్యంగా వేరుశనగ, నువ్వుల సాగు మెరుగుపడింది.జూలై మూడో, నాలుగో వారాల్లో కురిసిన వర్షాలు ఇప్పటికే విత్తిన పంటలకు కూడా ఊపిరి పోశాయని మహారాష్ట్రలోని లాతూర్‌కు చెందిన ప్రముఖ పప్పుల మిల్లర్ నితిన్ కలంత్రికి తెలిపారు. వర్షాల లోటుతో తేమ ఒత్తిడిని ఎదుర్కొంటున్న పంటలకు ఈ వర్షాలు ఎంతో ఉపశమనం కలిగించాయని ఆయన పేర్కొన్నారు. ఈ వర్షాలు లేకపోతే మొక్కల్లో వేర్లు, కాండం, ఆకుల పెరుగుదల వంటి వృక్ష దశ అభివృద్ధి దెబ్బతినేదని వివరించారు.సోయాబీన్ పంట పరిస్థితి కూడా మెరుగుపడింది.ఖరీఫ్ పంటలకు ఆగస్టు, సెప్టెంబర్ తొలి వారాల్లో కూడా వర్షాలు అవసరం. ఈ దశలో పంటలు పూత దశకు, గింజలు లేదా కాయలు ఏర్పడే దశకు చేరుకుంటాయి. ఈ సమయంలో తగినంత తేమ లేకపోతే చివరికి దిగుబడిపై ప్రభావం పడే అవకాశం ఉంటుంది.ఐఎండీ ప్రకారం ఆగస్టు 13 ప్రాంతంలో ఉత్తర బంగాళాఖాతం, పశ్చిమ బెంగాల్–బంగ్లాదేశ్ తీర ప్రాంతాలను



# బీజేపీతో మళ్లీ పొత్తుకు శిరోమణి అకాలీదళ్ పార్టీ ప్రయత్నాలు



**ఛండీఘడ్ :** ఏప్రిల్‌లో పశ్చిమ బెంగాల్, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు ముందు కేంద్రంలోని మోదీ సర్కారు ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు ఏర్పాటుచేసి, నియోజకవర్గాల పునర్విభజన మహిళా రిజర్వేషన్ బిల్లును తీసుకొచ్చింది. అయితే, ఈ రాజ్యాంగ సవరణ బిల్లు మూడింట రెండొంతుల మెజార్టీ సాధించలేక వీగిపోయింది. దీంతో మరోసారి ఈ బిల్లును తీసుకొచ్చే ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలోనే మద్దతు కూడగట్టి, ఎలాగైనా గట్టెక్కించాలని భావిస్తోంది. ఈ క్రమంలోనే బిల్లుకు తాజాగా ఎస్ఏడీ మద్దతు ప్రకటించింది.బీజేపీ, అకాలీదళ్ మధ్య మళ్లీ పొత్తు పొడుస్తుందనే ఊహాగానాల నడుమ కేంద్రంలోని మోదీ సర్కారు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్న డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల బిల్లుకు  పంజాబ్‌కు చెందిన ప్రాంతీయ పార్టీ శిరోమణి అకాలీదళ్ బహిరంగంగా మద్దతు ప్రకటించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో అకాలీదళ్ అధినేత సుఖ్‌బీర్ సింగ్ బాదల్  భేటీ అయిన మర్నాడే ఈ ప్రకటన వెలువడింది. వచ్చే ఏడాది పంజాబ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా.. అకాలీదళ్.. బీజేపీ కూటమి ఏర్పాటు దిశగా అడుగులు పడుతున్నాయని ఈ నిర్ణయం స్పష్టమైన సంకేతాన్ని ఇస్తోంది.కేంద్రం ప్రతిపాదించిన డీలిమిటేషన్ ప్రణాళికను సమర్థిస్తూ.. దేశంలో మహిళా రిజర్వేషన్ల బిల్లును తక్షణమే అమలు చేయాలని బాదల్ శనివారం ఎక్స్ (ట్విట్టర్) వేదికగా డిమాండ్ చేశారు. అన్ని రాష్ట్రాల్లో స్థానాలను సమానంగా 50 శాతం పెంచాలనే కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనకు ఎస్ఏడీ మద్దతు ఇస్తుందని తెలిపారు. “చండీగఢ్‌లో జరిగిన పార్టీ సీనియర్ నేతల సమావేశంలో మహిళా రిజర్వేషన్ల బిల్లును తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశాం.. మహిళల గౌరవం, సమానత్వం, సమాన హక్కుల కోసం పోరాడిన సిక్కు గురువుల బోధనల నుంచి శిరోమణి అకాలీదళ్ స్ఫూర్తి పొందుతుంది. శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ ఇప్పటికే తన సభలో మహిళలకు రిజర్వేషన్లు కల్పించి ఆదర్శంగా నిలిచింది. పార్లమెంట్ ముందుకు వచ్చిన కీలక అంశాలపై చర్చించిన అనంతరం, అన్ని రాష్ట్రాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించేలా న్యాయమైన డిలిమిటేషన్ జరగాలని భావిస్తున్నాం. పార్లమెంట్ వేదికగా కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన ‘అన్ని రాష్ట్రాల్లో 50% స్థానాల సమాన పెంపు’ ప్రతిపాదనకు మేము మద్దతు ఇస్తున్నాం’ అని బాదల్ వెల్లడించారు. ఏప్రిల్‌లో పార్లమెంట్‌లో డిలిమిటేషన్ బిల్లును కేంద్రం ప్రవేశపెట్టినప్పుడు అకాలీదళ్ దానిని తీవ్రంగా వ్యతిరేకించి, ప్రతిపక్షాలతో కలిసి వ్యతిరేకంగా ఓటు వేసింది. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే పంజాబ్‌కు తక్కువ స్థానాలు పెరుగుతాయని, ఇది పంజాబ్‌కు వివక్షపూరితమైనదని అప్పట్లో పేర్కొంది. కానీ, ఇప్పుడు పొత్తు చర్చలు వేగం పుంజుకోవడంతో 50% స్థానాల పెంపు హామీతో ఈ బిల్లుకు మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించింది.2020లో వివాదాస్పద వ్యవసాయ చట్టాలతో బీజేపీ, అకాలీదళ్ మధ్య దాదాపు రెండున్నర దశాబ్దాల బంధం తెగిపోయింది. ఆ సమయంలో ఎన్డీయే కూటమి నుంచి అకాలీదళ్ బయటకు వచ్చింది. ఆ తర్వాత 2022 పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలు, 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఇరు పార్టీలు ఒంటరిగానే పోటీ చేశాయి. 2024 ఎన్నికల్లో బీజేపీ ఒక్క సీటు కూడా గెలవలేకపోగా, అకాలీదళ్ కేవలం ఒక స్థానానికే పరిమితమైంది.పార్లమెంట్‌లో ప్రధానితో బాదల్ శుక్రవారం భేటీ కావడంతో కూటమి పునరుద్ధరణపై ప్రచారం మొదలైంది. పంజాబ్ బీజేపీ వర్గాలు, ఎస్ఏడి, ఆర్ఎస్ఎస్‌లతో పాటు కాంగ్రెస్ నుంచి బీజేపీలో చేరిన నేతలు కూడా పొత్తుకు అనుకూలంగా ఉన్నారు. దీనిపై బీజేపీ కేంద్ర నాయకత్వమే తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.గతంలో అకాలీదళ్ పెద్దన్న పాత్ర పోషించగా.. బీజేపీ చిన్న భాగస్వామిగా ఉండేది. కానీ, ఈసారి సమాన ప్రాతిపదికన పొత్తు ఉండాలని బీజేపీ కోరుతున్నట్లు సమాచారం. సీట్ల సర్దుబాటు వంటి వివరాలను తర్వాత చర్చించవచ్చని, పంజాబ్ పరిస్థితులను మెరుగుపరచడమే ప్రస్తుతం తమ ప్రాధాన్యత అని అకాలీదళ్ నేతలు చెబుతున్నారు

# 12 వేల 500 కోట్ల కలెక్షన్స్ తో స్పైడర్ మ్యాన్

**ముంబై :** హాలీవుడ్ సూపర్ హీరో మూవీ ‘స్పైడర్ మ్యాన్ : బ్రాండ్ న్యూ డే’  బాక్సాఫీస్ వద్ద రికార్డు కలెక్షన్స్‌తో దూసుకెళ్తోంది. జులై 30న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా వీక్ డేస్‌లోనే సరికొత్త రికార్డులు సృష్టించింది. ఇప్పటివరకూ వరల్డ్ వైడ్‌గా వి1.31 బిలియన్ డాలర్లకు (ఇండియన్ కరెన్సీలో రూ.12,300 కోట్లకు పైగా కలెక్షన్స్) పైగా గ్రాస్ వసూళ్లు సాధించింది. ఇండియాలో ఇప్పటివరకూ రూ.400 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్స్ సాధించింది. ఈ మూవీ ఓటీటీపై అందరిలోనూ ఆసక్తి నెలకొంది.థియేట్రికల్ రన్ తర్వాత స్పైడర్ మ్యాన్ లేటెస్ట్ మూవీ ఇంటర్నేషనల్ ఓటీటీ నెట్ ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానున్నట్లు తెలుస్తోంది. ఇంగ్లిష్‌తో పాటు తెలుగు సహా ఇతర భాషల్లోనూ అందుబాటులోకి రానున్నట్లు సమాచారం. సెప్టెంబర్ లాస్ట్ వీక్ లేదా అక్టోబర్ సెకండ్ వీక్‌లో ఓటీటీలో స్ట్రీమ్ అయ్యే ఛాన్స్ ఉందని తెలుస్తోంది. ప్రస్తుతం ‘స్పైడర్ మ్యాన్ : నో వే హోమ్’ జియో హాట్ స్టార్‌లో అందుబాటులో ఉంది. లేటెస్ట్ మూవీ ఈ ఓటీటీలోనూ వచ్చే అవకాశం ఉందని ప్రచారం సాగుతోంది. త్వరలోనే దీనిపై అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రానుంది.

ఈ మూవీకి డెస్టిన్ డేనియల్ క్రెట్టన్ దర్శకత్వం వహించగా... టామ్ హాలండ్ స్పైడర్ మ్యాన్‌గా నటించాడు. అతనికి జోడీగా జెండయా నటించారు. జాకబ్ బాటలన్, సాడీ సింక్, జాన్ బెర్నాల్, మార్క్ రుఫలో, మైఖేల్ మాండో తదితరులు కీలకపాత్రలు పోషించారు. సోనీ పిక్చర్స్ ఎంటర్టైన్మెంట్స్ ఇండియా బ్యానర్‌పై భారీ బడ్జెట్‌తో నిర్మించారు.పీటర్ పార్కర్ (టామ్ హాలండ్) ఎవరనేది ప్రపంచం మర్చిపోవడంతో స్నేహితులు, ప్రియురాలు అందరికీ దూరంగా ఉంటూ ఒంటరి జీవితాన్ని గడుపుతుంటాడు. న్యూయార్క్‌లో జరగబోయే నేరాలను తన ట్రాకింగ్ సిస్టమ్‌తో ముందే పసిగట్టి వాటిని అడ్డుకుంటూ నేరస్థులను చట్టానికి అప్పగిస్తూ... ఓ ఫ్రెండ్లీ స్పైడర్ మ్యాన్‌గా వ్యవహరిస్తుంటాడు. సరిగ్గా అదే టైంలో స్పైడర్ మ్యాన్ శరీరంలో ఊహించని మార్పులు జరుగుతుంటాయి.హార్మోన్ల ప్రతిస్పందన తీవ్రంగా ఉండడంతో ఇబ్బందులు పడుతూ ఉంటాడు. మరోవైపు, డిపార్ట్‌మెంట్ ఆఫ్ డ్యామేజ్ కంట్రోల్‌పై ఓ అదృశ్య శక్తి దాడులు చేస్తూ వీ మ్యాక్స్ కోసం వెతుకుతూ ఉంటుంది. అసలు డీసీసీపై దాడి చేస్తున్న ఆ అదృశ్య శక్తి ఏంటి? వి మ్యాక్స్ అంటే ఏంటి? ఆ శక్తిని ఎదుర్కొనేందుకు స్పైడర్ మ్యాన్ ఏం చేశాడు? ఈ క్రమంలో అతనికి ఎదురైన సవాళ్లేంటి? తన ప్రియురాలికి పీటర్ పార్కర్ ఎలా గుర్తొచ్చాడు? అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

# 12 ఏళ్లలో రైటాఫ్ రుణాల విలువ రూ. 10 లక్షల కోట్లు

**న్యూఢిల్లీ :** బ్యాంకులు, ఆర్థిక సంస్థలు పెద్ద పెద్ద వ్యాపారులకు, కార్పొరేట్లకు, ఇతర సర్వీస్ సెక్టార్లో బారోవర్లకు పెద్ద మొత్తంలో లోన్లు ఇస్తుంటాయి. ఇక్కడ చాలా మంది తిరిగి చెల్లించక మొండి బకాయిలు పెద్ద మొత్తంలో పేరుకుపోతుంటాయి. వీటిని బ్యాంకింగ్ పరిభాషలో నాన్ పెర్ఫామింగ్ అసెట్స్  అంటారు. ఇక బ్యాంకులు, ఆర్థిక సంస్థలు తాము ఇచ్చిన లోన్లను తిరిగి రాబట్టుకోవడం కష్టమనిపిస్తేవాటిని బ్యాంకులు తాత్కాలికంగా రద్దు చేస్తుంటాయి. దీనినే లోన్ రైటాఫ్ (లోన్లు సాంకేతికంగా రద్దు) అని పిలుస్తారు. ఇక్కడ గుర్తుంచుకోవాల్సింది ఏంటంటే రైటాఫ్ చేసినంత మాత్రాన లోన్లు రద్దయినట్లు కాదు. ఇది రుణ మాఫీ ఏ మాత్రం కాదు. లోన్ రికవరీ కోసం ప్రయత్నాలు చేస్తూనే ఉంటాయి. అయితే బ్యాలెన్స్ షీట్ నుంచి మాత్రమే ఈ లోన్లను తొలగిస్తారు. ఇక్కడ నిరర్థక ఆస్తుల్ని తగ్గించుకునేందుకు, లాభదాయకత చూయించుకునేందుకు బ్యాంకులు చేసే సాంకేతిక ప్రక్రియనే లోన్ రైటాఫ్ అంటారు.ఇక ఇలా గత 12 ఏళ్లలో చూస్తే ఇలా పెద్ద కార్పొరేట్ రుణ గ్రహీతలకు ఇచ్చిన దాదాపు రూ. 9.95 లక్షల కోట్ల రుణాలను రైటాఫ్ చేశాయి. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటుకు వెల్లడించింది. ఇక్కడ రుణాల్ని రైటాఫ్ చేయడం అంటే రుణ గ్రహీతలకు అప్పును మాఫీ చేసినట్లు కాదని కేంద్ర ఆర్థిక శాఖ స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి, లోక్‌సభలో ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో ఈ వివరాల్ని వెల్లడించారు. ఇక బ్యాంకుల రుణ రైటాఫ్‌లో గత కొన్నేళ్లుగా గణనీయమైన మార్పు కనిపిస్తోందని గణాంకాలు చెబుతున్నాయి.బ్యాంకులు రైటాఫ్ చేసిన రుణాల్లో అత్యధిక మొత్తం 2018–19 ఆర్థిక సంవత్సరంలో నమోదైంది. ఆ ఏడాదిలో ఏకంగా రూ. 1,48,753 కోట్ల రుణాల్ని బ్యాంకులు సాంకేతికంగా రద్దు చేశాయి. తర్వాతి సంవత్సరాల్లో చూస్తే రైటాఫ్ చేసిన రుణాల సంఖ్య క్రమంగా తగ్గుతూ వచ్చింది. కిందటి 2025–26 ఆర్థిక సంవత్సరంలో రూ. 20,485 కోట్ల రుణాల్ని రైటాఫ్ చేసినట్లు కేంద్రం వెల్లడించింది. 2018–19తో పోలిస్తే 2025–26 లో రైటాఫ్ చేసిన రుణాల మొత్తం భారీగా తగ్గింది. ఇక గత 12 ఏళ్ల లెక్కల్ని చూస్తే మాత్రం దాదాపుగా రైటాఫ్ రుణాల విలువ రూ. 10 లక్షల కోట్లకు చేరడం గమనార్హం.చాలా మంది మాత్రం రుణాల రైటాఫ్ అంటే రుణ మాఫీగా భావిస్తుంటారు. కానీ ఈ రెండూ ఒకటి కాదు. బ్యాంకులు తమ బ్యాలెన్స్ షీట్లను సరిచేసుకునేందుకు, మొండి బకాయిల్ని పుస్తకాల నుంచి తొలగించేందుకు రైటాఫ్ ప్రక్రియను ఉపయోగిస్తుంటాయి. ఇక్కడ రైటాఫ్ చేసినా బ్యాంకులు వర్తించే నిబంధనలు, చట్టపర మార్గాల ప్రకారం ఆ లోన్లను తిరిగి వసూలు చేసేందుకు చర్యలు కొనసాగించవచ్చు. చెల్లింపులు చేయకపోతే రుణాలు మొండి బకాయిలుగా మారతాయి. అలాంటి ఖాతాలపై బ్యాంకులు రికవరీ చర్యలు చేపడతాయి. అయితే కొన్ని సందర్భాల్లో లోన్ తిరిగి వసూలు చేయడం కష్టంగా మారుతుంది. ఇలాంటి పరిస్థితుల్లోనే నిబంధనలకు అనుగుణంగా బ్యాంకులు లోన్లను రైటాఫ్ చేయొచ్చు.

## రక్షణ రంగంలో 62.66 శాతం భారీ వృద్ధి

**న్యూఢిల్లీ :** భారతదేశ రక్షణ రంగ ఎగుమతులు మునుపెన్నడూ లేని విధంగా సరికొత్త మైలురాయిని అధిగమించాయి. గత ఆర్థిక సంవత్సరంలో రక్షణ ఎగుమతులు ఏకంగా రూ. 38,424 కోట్లకు చేరి, మునుపటి ఏడాదితో పోలిస్తే 62.66 శాతం భారీ వృద్ధిని నమోదు చేశాయి. ఒకప్పుడు కేవలం ‘బ్రహ్మోస్’ సూపర్ సోనిక్ క్రూయిజ్ మిస్సైల్ మాత్రమే భారత ఎగుమతులకు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉండేది. కానీ మారుతున్న ఆధునిక యుద్ధ తంత్రాలకు అనుగుణంగా ప్రస్తుతం భారతదేశం డ్రోన్లు, ఖచ్చితత్వంతో దాడి చేసే గైడెడ్ క్షిపణులు, రాడార్లు మరియు అత్యాధునిక ఎలక్ట్రానిక్స్ పరికరాలను ప్రపంచ దేశాలకు సరఫరా చేస్తోంది.ప్రస్తుతం భారత్ నుండి ప్రపంచవ్యాప్తంగా 80కి పైగా దేశాలకు రక్షణ సామగ్రి ఎగుమతి అవుతుండగా, ఎగుమతిదారుల సంఖ్య కూడా 145కు పెరిగింది. ముఖ్యంగా నోయిడాకు చెందిన ఐజీ డిఫెన్స్  అభివృద్ధి చేసిన ‘కాల్’ అనే సుదూర లక్ష్యాలను ఛేదించే అటాక్ డ్రోన్ అంతర్జాతీయ మార్కెట్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దాదాపు 1000 కిలోమీటర్ల దూరం ప్రయాణించి, 50 కేజీల బరువును మోసుకెళ్లగల ఈ స్వదేశీ డ్రోన్ టెక్నాలజీ.. ఖరీదైన మిస్సైళ్లతో పనిలేకుండా శత్రు స్థావరాలను అత్యంత తక్కువ ఖర్చుతో అణచివేయగల సామర్థ్యాన్ని కలిగి ఉంది.మరోవైపు, ఆయుధాల తయారీతో పాటు వాటి లోపల ఉండే “మేధో పొర” అనగా ఎలక్ట్రానిక్ ఫ్యూజ్ మరియు గైడెన్స్ సిస్టమ్స్ విభాగంలో కూడా భారత్ అగ్రగామిగా ఎదుగుతోంది. పినాక రాకెట్ లాంచర్లు, ఆకాష్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్, స్వాతి వెపన్–లొకేటింగ్ రాడార్లతో పాటు అధునాతన యుద్ధ విమానాల విడిభాగాలను కూడా విదేశీయులు పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తున్నారు. ఈ వేగవంతమైన పురోగతిని చూస్తుంటే 2029–30 నాటికి రక్షణ ఎగుమతుల్లో రూ. 50,000 కోట్ల లక్ష్యాన్ని భారత్ చాలా సులువుగా చేరుకుంటుందని రక్షణ శాఖా నిపుణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## గెట్ రెడీ విత్ మీ అంటున్న మోడీ

**న్యూఢిల్లీ :** దేశంలో జెన్ జీ ఉద్యమం ప్రారంభమైంది. ఇందులో సోషల్ మీడియా ప్రముఖ పాత్రే పోషించింది. దీంతో రాజకీయ నేతలు కూడా అలర్ట్ అయ్యారు. మరీ ముఖ్యంగా నిత్యం టెక్నాలజీని వాడటంలో ముందుండే ప్రధాని మోదీ టెక్నాలజీని మరింత విస్తృతంగా వాడేస్తున్నారు. ఏది చెప్పాలన్నా, వీడియో రూపంలోనే తన సందేశాన్ని ఇస్తున్నారు. జంతర్ మంతర్ దగ్గర నిరసన ప్రారంభమైన తర్వాత ప్రధాని మోదీ ఏకంగా నాలుగు వీడియోల ద్వారా తన సందేశాన్ని పంపించారు. అందులో “ఫ్రెండ్స్” అంటూనే సంబోధించారు. అప్పటి నుంచి ఇక.. వీడియోల ద్వారానే తన సందేశాన్ని పంపిస్తున్నారు.తాజాగా కూడా ప్రధాని మోదీ ఇదే చేశారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని మోదీ, ఓ వీడియో సందేశాన్ని విడుదల చేశారు. ఇందులో కూడా యువతనే టార్గెట్ గా చేస్తూ సంభాషించారు.ఒక కొత్త ఇన్‌స్టాగ్రామ్ రీల్‌ను పోస్ట్ చేస్తూ, చేనేత దుస్తులతో “గెట్ రెడీ విత్ మీ” వీడియోలను రూపొందించడం ద్వారా జాతీయ చేనేత దినోత్సవాన్ని జరుపుకోవాలని యువ భారతీయులకు విజ్ఞప్తి చేశారు.

# పెండింగ్ ప్రాజెక్ట్ లపై సీపీఎం ప్రజా ఉద్యమం

## పాలకులు నిర్లక్ష్యం వీడి నిధులు విడుదల చేయాలి
## ఆగష్టు 29,30,31భువనగిరి నుండి హైదరాబాద్ పాదయాత్ర
## 31న ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద సీపీఎం మహాధర్నా
## సీపీఎం జిల్లా కార్యదర్శి ఎం.డి జహంగీర్

**మన తొలివెలుగు భువనగిరి రూరల్ ప్రతినిధి కే. నాగమణి (11 ఆగష్టు 2026) :** యాదాద్రి భువనగిరి జిల్లా సాగు, తాగునీటి సమస్యలను పరిష్కరించడంలో గత, ప్రస్తుత పాలకులు పూర్తిగా విఫలమయ్యారని వాటి పరిష్కారం కోసం సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కార్యాచరణ రూపొందిస్తున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి ఎం. డి జహంగీర్ తెలిపారు. మంగళవారం స్థానిక సుందరయ్య భవన్, భువనగిరిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో కీలక ప్రాజెక్టులుగా ఉన్న బస్వాపురం ప్రాజెక్టు, గంధమల్ల ప్రాజెక్టు, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు, నవాబ్ పేట రిజర్వాయర్ ప్రాజెక్టు, చిన్న నీటి పారుదల కాలువలైన ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి, బునాదిగాని, ఆసిఫ్ నహర్ కాలువ పునరుద్దరణ పనులు పూర్తి చేయడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 29, 30, 31తేదీలలో సీపీఎం చలో హైదరాబాద్ పేరిట రైతులు, నిర్వాసితులు,ప్రజలతో పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 29న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుండి పాదయాత్ర ప్రారంభమై 31న హైదరాబాద్ ఇందిరా ధర్నా చౌక్ కు చేరుకుంటుందన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించే " మహా ధర్నా " లో రైతులు, వ్యవసాయ కార్మికులు, నిర్వాసితులు, వృత్తి దారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. 90 శాతం పూర్తయిన బస్వాపురం ప్రాజెక్టుకు మిగతా నిధులు ఇవ్వడంలో జాప్యంపై వివరణ ఇవ్వాలన్నారు. సుమారు 420 కోట్లకు పైచిలుకు డబ్బులు నిర్వాసితులకు చెల్లించవలసి ఉందన్నారు. 80 కోట్లు మంజూరు చేసినట్లు చెబుతున్న ఫైనాన్స్ కమిటీ వద్ద సంవత్సరం నుండి నిధులు నిలిచిపోయాయి. అన్నారు. అరకోర, అత్తెసరు నిధులు కేటాయిస్తూ దశాబ్దాల తరబడి ప్రాజెక్టు పూర్తి చేయకుండా జాప్యం చేస్తున్నారని తెలిపారు. పాలకుల నిర్లక్ష్యం కారణంగానే సీపీఎం పోరాటం చేస్తుందన్నారు. భూ నిర్వాసితుల రైతుల ఖాతాలో నిధులు జమ చేయాలన్నారు. పాలమూరి రంగారెడ్డి ప్రాజెక్టు ఎదుల




రిజర్వాయర్ ద్వారా డిండి ప్రాజెక్టుకు నీళ్లు తేవాలన్నారు. డిండి ప్రాజెక్టు ద్వారా రాచకొండ ఎత్తిపోతల పథకం ఏర్పాటు చేసి రిజర్వాయర్ ద్వారా నారాయణపూర్, చౌటుప్పల్ మండలాల గ్రామాలకు గ్రావిటీ ద్వారా సాగు నీరు అందించాలని కోరారు. దేవాదుల ప్రాజెక్టు ద్వారా నవాబుపేటకు నీళ్లు ఇస్తామని సుమారు 15 సంవత్సరాల కింద కాల్వలు తోవ్వారని కానీ అందులో నీళ్లు లేక నిరుపయోగంగా ఉన్నాయన్నారు. ధర్మారెడ్డిపల్లి కాలువ వెడల్పు పనులు నిలిచిపోయాయి అన్నారు. పిలాయిపల్లి, బునాదిగాని కాలువల పనులు అసంపూర్తిగా ఉన్నాయన్నారు. కాలువల కింద 30 కల్వర్టులు కట్టవలసి ఉందన్నారు. జిల్లాలో మూసి ప్రక్షాళన, గోదావరి జలాలు అనుసంధానంకై ప్రభుత్వం దగ్గర డిపిఆర్ లేదని విమర్శించారు. బస్వాపురం ప్రాజెక్టు ద్వారా చెరువులు నింపడానికి పూర్తిస్థాయిలో ప్రణాళికలు రూపొందించి నిధులు కేటాయించాలని, శామీర్పేట కాల్వ ద్వారా బొమ్మలరామారం, బీబీనగర్, భువనగిరి, పోచంపల్లి మండలాలకు సాగునీరు అందించాలన్నారు. ఈ నెల 16న సాగు తాగునీటి సమస్య పరిష్కారం కోసం వివిధ రాజకీయ పక్షాలతో, ప్రజాసంఘాలతో, మేధావులతో రౌండ్ టేబుల్ సమావేశం భువనగిరిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆగష్టు 31న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే మహా ధర్నాకు పెద్ద ఎత్తున అన్ని వర్గాలు తరలిరావాలని ఎం.డి జహంగీర్ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్ పాల్గొన్నారు.

## రేవల్లి సర్పంచుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**మన తొలివెలుగు, ?ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో:** రేవల్లి మండలంలోని టప్ప రాజయ్య నివాసంలో సర్పంచుల సమావేశం నిర్వహించారు. రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి సుల్తాన్ అలీ, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాడల పర్వతాలు ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రేవల్లి మండల సర్పంచుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ?మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా బాదేపల్లి రేవతి సురేష్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా టప్ప రాజయ్య, ప్రధాన కార్యదర్శిగా సభావత్ శ్రీను, కోశాధికారిగా జి. పావని ఎన్నికయ్యారు. అలాగే కార్యదర్శులుగా లోడే అంజలమ్మ శ్రీశైలం, పాంపురం రేణుక బాల్ నాగయ్య, బి. రాజులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నూతన కార్యవర్గ సభ్యులతో పాటు నాయకుడు మిద్దె స్వామి పాల్గొన్నారు. ఈ వివరాలు టిపిసిసి రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కూర చందు వెల్లడించారు.

## బాధిత కుటుంబానికి 'మేఘన్న అభయహస్తం' సాయం



**మన తొలివెలుగు, ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో:** ఏదులలో ప్రమాదవశాత్తు మృతి చెందిన సురేష్ సాగర్ కుటుంబానికి మేఘన్న అభయహస్తం ద్వారా రూ. 5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ విషయాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పందెం సుఖేందర్ రెడ్డి.. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన స్పందించి సహాయాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పరశురామ్ యాదవ్, ఎన్ఎస్ యూఐ గోపాల్ పేట మండల అధ్యక్షుడు జానకిరామ్ యాదవ్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ యాదవ్, వార్డు మెంబర్ సంపయల రాముడు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ గుడి రంగులకై పల్లెపాటి నాగరాజు 10వేలు ఆర్థిక సహాయం



**మన తొలివెలుగు యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జంగిటి రవీందర్ (11 ఆగస్ట్ 2026) :**భువనగిరి పట్టణం లో ఈనెల 22,23 తేదీల్లో నిర్వహించే బోనాల పండుగ పురస్కరించుకొని కిసాన్ నగర్ లోని పెద్దమ్మ గుడి కి రంగుల కోసం పల్లెపాటి నాగరాజు రూ. 10 వేలు ఆర్థిక సహాయాన్ని మంగళవారం ముదిరాజ్ బోనాల ఉత్సవ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా పల్లేపాటి నాగరాజు మాట్లాడుతూ భవిష్యత్తులో నిర్వహించే దేవాలయ పునఃనిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. బోనాల పండుగ ని పట్టణంలోని ముదిరాజులంతా సామూహికంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కుక్కదూగు సోమయ్య, దేవాలయ అభివృద్ధి కమిటీ జిల్లా అధ్యక్షులు తుపాకుల శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్ట్ కొలుపుల వివేకానంద, ముదిరాజ్ సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి నీల శ్రీనివాస్, ముదిరాజ్ బోనాల ఉత్సవ కమిటీ కన్వీనర్ గుర్రాల శివనాగేందర్ పాల్గొన్నారు.

## కబ్జారాయుడు గోపాల్ రావుతో భూ యజమాని సర్వేంద్రి యాదయ్య ఆయన కుమారులకు ప్రాణహాని




**మన తొలివెలుగు మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య (11 ఆగస్ట్ 2026) :** కబ్జారాయుడు గోపాల్ రావుతో భూ యజమాని సర్వేంద్రి యాదయ్య ఆయన కుమారులకు ప్రాణహాని ఉందని, గోపాల్ రావుపై కేసు నమోదు చేసి పీడీ యాక్ట్ పెట్టాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, ఎస్సీ సెల్ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ జల్ పల్లి నరేందర్ పోలీసులను కోరారు. గోపాల్ రావు అనే కబ్జాదారుడు భూ యజమాని సర్వేంద్రి యాదయ్యకు చెందిన వ్యవసాయ భూమిలో కబ్జా చేయడానికి వెళ్లి వారినీ భయభ్రాంతులకు గురి చేసి కబ్జా చేయడానికి ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా పహాడిషరీఫ్ పోలీస్ స్టేషన్ లో ఆయన సర్వేంద్రి యాదయ్య తో కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహేశ్వరం మండల పరిధిలోని మంఖాల్ రెవిన్యూ పరిధి సర్వేనెంబర్ 60 లో 5.33 ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నది.1986లో ఆ రైతు కొనుగోలు చేశాడన్నాడు. అట్టి భూమిని కబ్జా చేయడానికి మంగళవారం గోపాల్ రావు అని కబ్జాకోరు సుమారు 100 మందికి పైగా గుండాలను, రౌడీలను వెంటబెట్టుకొని ఆ వ్యవసాయ భూమిని కబ్జా చేయడానికి జే.సీ.బీ లతో చదును చేయించి ఫ్రీ కాస్ట్ ఏర్పాటు చేయించ పోయారు. రైతు పక్షాన తాను నిలబడి 112కు కాల్ చేయగా పోలీసులు సకాలంలో స్పందించి, మహేశ్వర ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో జే.సీ.బీలను, రెండు బస్సులను అక్కడి నుంచి పంపించేశారు. నిజమైన భూ హక్కుదారుడు, పేద రైతుల భూములను ఆక్రమిస్తే సహించేది లేదన్నారు. ఎంతటి వారైనా వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. గోపాల్ రావు నుంచి భూ యజమాని సర్వేంద్రి యాదయ్య కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉందన్నారు. వారికి చిన్నపాటి హాని చేసిన గోపాలరావు కేసు నమోదు చేసి పీడీ యాక్ట్ పెట్టాలని పోలీసులు కోరారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం సోషల్ మీడియా అధ్యక్షుడు ఎర్ర చంద్రమోహన్, అఖిల్ , కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పలమ్మకి బోనం తీసి నైవేద్యం సమర్పించిన పారిశుధ్య కార్మికులు



**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య** జల్ పల్లి సర్కిల్ పరిధిలోని పారిశుధ్య రంగంలో పనిచేస్తున్న మహిళలు రంగు, రంగుల దుస్తులు ధరించి, తలపై భోనాల కుండలను పెట్టుకుని డప్పు చప్పుళ్ల , పూనకాల నడుమ ఊరేగింపుగా జల్ పల్లి కార్యాలయంలోని ఉప్పలమ్మ అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారికి భక్తిశ్రద్ధలతో నైవేద్యాలు సమర్పించి, తమ కుటుంబాలకు, సమాజానికి మంచి జరగాలని, తమ ఆరోగ్యాన్ని కాపాడాలని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి డిప్యూటీ కమిషనర్ వెంకట్రావు, మేనేజర్ జ్యోతి రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ మోయిన్ బాబా, సూపర్వైర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### ఎస్పీ అక్షాన్ష్ యాదవ్



**మన తొలివెలుగు యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జంగిటి రవీందర్ (11 ఆగస్ట్ 2026) :**యాదాద్రి భువనగిరి జిల్లా డీఏఆర్ హెడ్క్వార్టర్స్‌లో జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఆధ్వర్యంలో నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో అదనపు ఎస్పీలు, డీఎస్పీలు, సీఐలు, ఎస్‌హెచ్‌ఓలు పాల్గొన్నారు. జిల్లాలో నమోదైన వివిధ నేర కేసుల దర్యాప్తు, పురోగతిపై ఎస్పీ సమగ్రంగా సమీక్షించారు. పోక్సో కేసులు, ముఖ్యంగా పోక్సో సైబర్ టిప్‌లైన్ కేసులను సకాలంలో దర్యాప్తు పూర్తి చేసి పరిష్కరించాలని సూచించారు. అలాగే ఎన్డీపీసీ, ఎస్సీ /ఎస్టీ, లాంగ్ పెండింగ్ అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి దర్యాప్తును వేగవంతం చేయాలని ఆదేశించారు. స్వాధీనం చేసుకున్న మాదకద్రవ్యాలకు సంబంధించిన డిస్పోజల్ కేసుల్లో నిబంధనల ప్రకారం ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. పోలీస్‌స్టేషన్లకు వచ్చే పిటిషనర్లను ఎస్‌హెచ్‌ఓలు తప్పని సరిగా వ్యక్తిగతంగా కలిసి వారి సమస్యలను తెలుసుకుని, ప్రతి ఫిర్యాదుపై తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రాబోయే పండుగల నేపథ్యంలో ముందస్తు భద్రతా చర్యలు చేపట్టి శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో పోలీసులు క్రమం తప్పకుండా పర్యటించాలని, రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను ముమ్మరం చేయాలని ఆదేశించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. నేరాల నియంత్రణ, ప్రజా ఫిర్యాదుల సత్వర పరిష్కారం, కేసుల వేగవంతమైన దర్యాప్తు, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ స్పష్టం చేశారు.

## మా కుటుంబాలను సల్లగా చూడు తల్లో..

### శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి పండ్ల షాపుల యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా బోనాలు



**మన తొలివెలుగు భువనగిరి యాదాద్రి జిల్లా ప్రతినిధి జంగిటి రవీందర్ (11 ఆగస్ట్ 2026) :** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి పండ్ల దుకాణాల యూనియన్ ఆధ్వర్యంలో పట్టణ బైపాస్ రోడ్డులో గల జాలు ఎల్లమ్మ తల్లి రాములమ్మ గుడి ఆవరణలో మంగళవారం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల పండుగను పురస్క రించుకొని ఆ తల్లికి బోనాలను సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా భువనగిరి పట్టణలో గల 108 పండ్ల దుకాణాలను స్వచ్ఛందంగా మూసి వేసి అందరూ వారి వారి కుటుంబ సభ్యులతో కలసి బోనాల కార్య క్రమంలో పాల్గొన్నారు. పండ్ల దుకాణాల యూని యన్ అధ్యక్షురాలు దిడ్డికాడి సత్యమ్మ , ప్రధాన కార్యదర్శి అల్లి శివకుమార్ , ఈర్ల రాములమ్మ , కరకాల లక్ష్మమ్మ పాల్గొని మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ప్రతి ఏటా మా యొక్క కుటుంబాలు పిల్లాపాపలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో చల్లగా చూడు తల్లి అంటూ అమ్మవార్లకు బోనాలను సమర్పిస్తున్నామని తెలిపారు. ఒకవేళ రోడ్డు విస్తరణ కార్యక్రమంలో భాగంగా పండ్ల దుకాణాలు కోల్పోయిన చిరు వ్యాపారులకు స్థానిక ఎమ్మెల్యే , ఎంపీ , మున్సిపల్ చైర్మన్ , కమిషనర్ , జిల్లా అధికారులు పండ్ల దుకాణాలపై ఆధారపడి జీవితాలను కొన సాగిస్తున్న వారికి ప్రత్యామ్నాయం చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దిడ్డికాడి పద్మ , రేణుక , సి.హెచ్ లక్ష్మమ్మ , రాధారపు రమేష్ , వినయ్ , రాజు , వెంకటేష్ , నాగేష్ , నరసింహ , ఎన్. వెంకటేష్ , పాండు తదితరులు పాల్గొన్నారు.

## సొంత ఖర్చులతో జిల్లా లైబ్రరీకి 30 వేల పుస్తకాలు వితరణ చేసిన చైర్మన్

### భావితరాల విజ్ఞానం కోసం పుస్తకాన్ని మించిన సాధనం లేదు

### జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెన్నం శ్రీకాంత్ రెడ్డి

**మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయానికి, జిల్లా గ్రంథాలయ పాఠకులు పోటీ పరీక్షల సంబంధించిన పుస్తకాలు పాఠకుల సౌకర్యార్థం కోసం ప్రతి చదువరికి పుస్తకం ఉండాలని తలంపుతో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెన్నం శ్రీకాంత్ రెడ్డి తన సొంత ఖర్చులతో 30 వేల రూపాయల కాంపిటీటివ్ ఎగ్జామ్స్ సంబంధించిన గ్రూప్ వన్, గ్రూప్ టు ,ఎస్సై , కానిస్టేబుల్స్ ,బ్యాంకు, జూనియర్ లైన్ మెన్, అట్లాస్ ఇండియన్ పాలిటి, తెలంగాణ చరిత్ర ,భారత చరిత్ర , ఇంకా అనేక పుస్తకాలు, జిల్లా కేంద్ర గ్రంథాలయానికి వితరణ చేశారు. అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెన్నం శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ మనకు తెలియని ప్రపంచాన్ని మనకు చూపించి మన నడవడిక ఆలోచనలు సక్రమార్గంలో పయనించడానికి భావితరల విజ్ఞానం కోసం పుస్తకానికి మించిన సాధనం ఏది లేదని , కాబట్టి ప్రతి పాఠకుడు ఈ కాంపిటీటివ్ పుస్తకాలను వినియోగించుకొని పోటీ పరీక్షల్లో విజేతలై తల్లిదండ్రుల ఆశయాలు నెరవేరుస్తూ, సమాజాభివృద్ధికి దోహదపడాలని కోరారు.అనంతరం గ్రంథాలయ పాఠకులు

## కోతుల దాడిలో ఐదేళ్ల బాలుడికి తీవ్ర గాయాలు



**మన తొలివెలుగు మోత్కూర్ ప్రతినిధి పబ్బు ప్రవీణ్ (11ఆగస్ట్ 2026) :** మోత్కూర్ మున్సిపాలిటీ 4వ వార్డు కొండగడపలోని యూపీఎస్ ప్రాథమిక పాఠశాల వద్ద మంగళవారం తీవ్ర ఆందోళనకర ఘటన చోటుచేసుకుంది. పాఠశాలకు వెళ్లిన ఐదేళ్ల విద్యార్థి తొంట యశ్వంత్‌పై కోతుల గుంపు ఒక్కసారిగా దాడి చేయడంతో బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఉపాధ్యాయులు, స్థానికులు వెంటనే స్పందించి కోతులను తోసివేసి, బాలుడిని మోత్కూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం వైద్యుల సూచన మేరకు హైదరాబాద్‌కు తరలించారు. గతంలోనూ ఓ మహిళతో పాటు మరొక బాలుడు కోతికాటుకు గురైన ఘటనలు స్థానికులను కలవరపెడుతున్నాయి. పాఠశాలలకు వెళ్లే చిన్న పిల్లలు, ఇళ్ల బయట తిరిగే వయోవృద్ధులు నిత్యం భయంతో కాలం గడపాల్సి వస్తోందని వార్డు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సుమారు రెండు నెలల క్రితం మున్సిపల్ యంత్రాంగం చొరవ తీసుకుని కోతులు పట్టించే బృందాలను రప్పించి, గణనీయంగానే కోతులను పట్టించింది. ఆ చర్యతో స్థానికులకు కొంత ఉపశమనం లభించినప్పటికీ, ప్రస్తుతం మళ్లీ కొత్తగా కోతుల గుంపులు వచ్చి చేరుతుండటంతో పరిస్థితి మొదటికి వస్తోంది. గతంలో చేపట్టినట్లే మరోసారి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, ఊరిలో ఉన్న కోతులన్నింటినీ పట్టుకునేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ ఘటనను తీవ్రంగా పరిగణించి, మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు తక్షణమే స్పందించాలని ప్రజా ప్రతినిధులకు, అధికారులకు స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. సమస్య తీవ్రతను గుర్తించి శాశ్వత పరిష్కారం చూపకపోతే, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా నిరసన బాట పట్టక తప్పదని స్పష్టం చేస్తున్నారు.

## కరెన్సీ నోట్లపై డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రాన్ని ముద్రించాలి

**డిఫెన్స్ వినియోగదారుల హక్కుల సంఘం డిమాండ్**

**యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశం**



**మన తొలివెలుగు మోత్కూర్ ప్రతినిధి పబ్బు ప్రవీణ్ (11ఆగస్ట్ 2026):** దేశంలోని కోట్లాది పేద ప్రజల హక్కుల పరిరక్షణ కోసం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాన్ని అన్ని రకాల కరెన్సీ నోట్లపై ముద్రించాలని డిఫెన్స్ వినియోగదారుల హక్కుల సంఘం అధ్యక్షుడు గుమిడెల్లి పరశురాములు డిమాండ్ చేశారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా మున్సిపాలిటీ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే ఈరోజు దేశంలో పేద, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాల ప్రజలు గౌరవంగా బతకగలుగుతున్నారని పరశురాములు పేర్కొన్నారు. ప్రతి ఆర్థిక లావాదేవీలోనూ ఆయన కృషిని గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కరెన్సీ నోట్లపై అంబేద్కర్ బొమ్మను ముద్రించే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మోత్కూర్ మండల అధ్యక్షుడు కూరెళ్ళ సైదులు, ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌ఛార్జ్ పల్లె నవీన్, విద్యార్థి రాజకీయ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల నరేష్, కామ్రేడ్ మల్లెబోయిన అంజయ్య, పల్లపు సమ్మయ్య, గ్రామీణ పేదల సంఘం అధ్యక్షుడు రుద్రపెల్లి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## కొండగడపలో బాలుడిపై కోతుల దాడి

**అధికారుల నిర్లక్ష్యంపై తోంట నరేష్ ఆగ్రహం**




**మన తొలివెలుగు మోత్కూర్ ప్రతినిధి పబ్బు ప్రవీణ్ (11 ఆగస్ట్ 2026) :**మండల పరిధిలోని కొండగడప గ్రామంలో కోతుల బెడద పరాకాష్ఠకు చేరింది. మంగళవారం ఇంటి వద్ద ఆడుకుంటున్న తోంట యశ్వంత్ అనే ఐదేళ్ల బాలుడిపై కోతుల గుంపు ఒక్కసారిగా దాడికి దిగింది. ఈ దాడిలో బాలుడికి తీవ్ర గాయాలు కావడంతో కుటుంబ సభ్యులు భయాందోళనకు గురై వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాలుడి పరిస్థితిని పరిశీలించిన వైద్యులు మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించాలని సూచించారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. విషయం తెలిసిన వెంటనే అంబేడ్కర్ సంఘం యువజన గౌరవ అధ్యక్షుడు తోంట నరేష్ మాట్లాడుతూ.. గ్రామంలో రోజురోజుకూ కోతుల సంఖ్య పెరిగిపోయి ప్రజలు, ముఖ్యంగా చిన్నపిల్లలు బయటకు రావాలంటేనే భయపడే పరిస్థితి ఏర్పడిందని, గ్రామంలో కోతుల సంచారం, వాటి వల్ల ఎదురవుతున్న ప్రమాదాల గురించి అధికారులకు ఇప్పటికే పలుమార్లు వినతిపత్రాలు ఇచ్చినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈరోజు ఒక చిన్నారి ఆసుపత్రి పాలయ్యాడని ఆరోపించారు. సంబంధిత యంత్రాంగం తక్షణమే స్పందించి కోతుల బెడద నుండి గ్రామానికి విముక్తి కల్పించాలని, లేనిపక్షంలో బాధితులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నాలు, ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

## కుష్ఠు వ్యాధి నివరణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నోడల్ పర్సన్ లతో సమీక్ష

**మహబూబాబాద్ :** కుష్టు వ్యాధి నివరణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నోడల్ పర్సన్ లతో సమీక్ష సమావేశం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ కుష్టు వ్యాధి రహిత మహబూబాబాద్ జిల్లాను ముందంజలో ఉంచాలని, జిల్లాలో గల కుష్టి వ్యాధిగ్రస్తులకు79 మందికి చికిత్స మరియు మందులు అందించడం జరుగుతుంది. కుష్టు వ్యాధి లక్షణాలు మొద్దు బారిన మచ్చ రాగి రంగులో ఉంటాయని, స్పర్శ లేకుండా ఉంటుందని, మచ్చ పైన వెంట్రుకలు రావడం, మచ్చ పైన చెమట రాకుండా ఉండడం, పొడిబారిన మచ్చ శరీరంపై ఈ లక్షణాలు గల

# ధరల 'మంట'.. సామాన్యుడికి బడ్జెట్ 'భయం'..

**ఆదాయం లేక.. ఖర్చులు తట్టుకోలేక అల్లాడుతున్న పేద, మధ్యతరగతి ప్రజలు**

**నిత్యావసరాల ధరలను తక్షణమే అదుపు చేయాలని డిమాండ్**

**గుండు వెంకటనర్సు సీపీఎం మండల కార్యదర్శి**



**మన తొలివెలుగు మోత్కూర్ ప్రతి నిధి పబ్బు ప్రవీణ్ (11 ఆగస్ట్ 2026) :** దేశంలో రోజురోజుకు నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నప్పటికీ వాటిని నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని, సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు తీవ్రంగా విమర్శించారు. మోత్కూర్ మండలం రాగిభావి సీపీఎం పార్టీ గ్రామ శాఖ సమావేశం ఎన్నం వెంకట్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. ధరల పెరుగుదల కారణంగా పేదలు, వ్యవసాయ కార్మికులు, అసంఘటిత రంగ కార్మికులు, చిన్న ఉద్యోగులు, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వంట నూనె, పప్పుధాన్యాలు, బియ్యం, కూరగాయలు, పాలు, గుడ్లు, వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ వంటి నిత్యావసర వస్తువుల ధరలు నిరంతరం పెరుగుతుండటంతో సామాన్య కుటుంబాల నెలవారీ బడ్జెట్ పూర్తిగా దెబ్బతింటోందని పేర్కొన్నారు. ప్రజల ఆదాయం పెరగకపోయినా ఖర్చులు మాత్రం రోజురోజుకు పెరుగుతున్నాయని, దీనివల్ల పేద కుటుంబాల పై తీవ్రమైన ఆర్థిక భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య, వైద్యం, ఇతర సేవల ఖర్చులు కూడా భారీగా పెరగడంతో ప్రజల జీవనం దుర్భరంగా మారిందన్నారు. ధరల పెరుగుదలను అరికట్టడానికి ప్రభుత్వాలు ఎటువంటి సమర్థవంతమైన చర్యలు చేపట్టడం లేదని, కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చే విధానాలను అమలు చేస్తూ సామాన్య ప్రజల ప్రయోజనాలను విస్మరిస్తున్నాయని విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, పానుగుల రమేష్, గ్రామ ఉపసర్పంచ్ పానుగుల లక్ష్మి, మెండు శేఖర్ రెడ్డి, ఎన్నం కలమ్మ , నారాబోయిన వెంకటమ్మ, అండాలు, తదితరులు పాల్గొన్నారు.

# చేయూత పింఛన్లకు 'గోల్డెన్ ఛాన్స్'



**కరీంనగర్ :** అర్హులైన పేదలకు చేయూత పింఛన్లు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో జిల్లాలో అర్హులైన ఏ ఒక్కరూ మిస్ కాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. కొత్తగా పింఛన్లకు అర్హత పొందే వారిని శాచురేషన్ మోడ్‌లో గుర్తించి, వారం రోజుల్లో అర్హులందరినీ గుర్తించేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ప్రతి గ్రామము ప్రతి వార్డు వైజ్ గా ఈ ప్రక్రియ యుద్ధ ప్రాతిపదికన పకడ్బందీగా చేపట్టాలని స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో డి ఆర్డిఓ, జిల్లా సంక్షేమ శాఖ, మెప్మా, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా పరిషత్, మున్సిపల్ అధికారులతో కలెక్టర్ చిత్రా మిశ్రా చేయూత పింఛన్ల దరఖాస్తుల ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. గ్రామం, వార్డు వారీగా ముందుగా అర్హులను గుర్తించి, వారితో దరఖాస్తులు చేయించే విధానం.. చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వం చాలా ఏళ్ల తర్వాత అత్యంత ప్రతిష్టాత్మకంగా కొత్తగా చేయూత పింఛన్లు మంజూరు చేసేందుకు చర్యలు చేపడుతోందని కలెక్టర్ తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన పేదలందరికీ అందేలా అధికారులు బాధ్యతగా పనిచేయాలని సూచించారు. ఆగస్టు 31 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నందున ప్రతి గ్రామం, ప్రతి వార్డు నుంచి అర్హులు దరఖాస్తు చేసుకునేలా విస్తృతంగా చైతన్యం కల్పించాలని ఆదేశించారు. తొలి దశలో వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, ఫైలేరియా బాధితులు, తలసేమియా, సికిల్ సెల్ డిసీజ్, హీమోఫీలియా వంటి రక్త సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వనున్న నేపథ్యంలో ఆయా వర్గాలకు చెందిన ప్రతి ఒక్కరినీ గుర్తించాలని తెలిపారు. ఇంటింటి సర్వేతో అర్హుల గుర్తింపు:గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఇతర సిబ్బంది సహకారంతో విస్తృతంగా సర్వే నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. దివ్యాంగులు, వారి కుటుంబ సభ్యులు, ప్రత్యేక అవసరాలు గల పిల్లలు, ఒంటరి మహిళలు, వితంతువులు, ఇతర పింఛన్లకు అర్హులైన వారిని గుర్తించి దరఖాస్తు చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. ఒక్క అర్హుడి కేసు కూడా మిస్ కాకుండా అధికారులు ఈ ప్రక్రియను ఒక సవాలుగా తీసుకోవాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. కొత్తగా ఎంతమంది పింఛన్లకు అర్హులవుతారో కార్యాచరణ ప్రణాళిక ప్రకారం గుర్తించి, వారి నుంచి దరఖాస్తులు స్వీకరించే ప్రక్రియను వేగవంతం చేయాలని చెప్పారు. ధ్రువపత్రాలు సిద్ధంగా ఉంచుకోవాలి ఒంటరి మహిళలు తమ జనన ధ్రువపత్రం, ఎస్సెస్సీ మెమో, ఓటరు గుర్తింపు కార్డు వంటి అందుబాటులో ఉన్న పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని అధికారులు అవగాహన కల్పించాలనీ, అవసరమైన సందర్భాల్లో స్థానిక విచారణ, సంబంధిత ధ్రువీకరణ ప్రక్రియను పూర్తి చేయించాలని సూచించారు. వితంతు మహిళలు తమ భర్త మరణ ధ్రువపత్రాన్ని అందుబాటులో ఉంచుకోవాలని, దివ్యాంగులు సదరం సర్టిఫికెట్ సిద్ధంగా ఉంచుకుని చేయూత పింఛన్ కోసం దరఖాస్తు చేసుకునేలా అధికారులు ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టికరీంనగర్ నగరపాలక సంస్థతోపాటు చొప్పదండి, హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో ఈ ప్రక్రియను మరింత సవాలుగా తీసుకుని అర్హులైన ప్రతి ఒక్కరినీ గుర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. కరీంనగర్‌లో కార్పొరేటర్లు, ఇతర మున్సిపాలిటీల్లో కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధుల సహకారంతో మున్సిపల్ అధికారులు ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. గ్రామాల్లో అంగన్వాడి కార్యకర్తలు, పంచాయతీ కార్యదర్శులు, ఇతర సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళల సహకారం తీసుకుని అర్హుల గుర్తింపు, దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, డీఆర్‌డీవో గీత, మెప్మా పీడీ స్వరూపారాణి, డీపీవో జగదీశ్వర్‌తో పాటు మున్సిపల్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజారంజక పాలనలో విఫలమయ్యాయి

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను తుంగలో తొక్కి ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నాయని, ప్రజారంజక పాలనలో విఫలమయ్యాయని ఎన్టీఆర్ జిల్లా సిపిఐ ప్రధాన కార్యదర్శి దోనేపూడి శంకర్ విమర్శించారు. మార్పు కోసం అంటూ నందిగామ సిపిఐ కార్యాలయం నుండి పోలీస్ స్టేషన్ మీదుగా రథం సెంటర్ వరకు నందిగామ నియోజకవర్గ కార్యదర్శి చుండూరు సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీ కార్యక్రమంలో గాంధీ సెంటర్ వద్ద ధోనేపూడి శంకర్ మాట్లాడుతూ నందిగామ ప్రాంతంలో అనేక ఎత్తిపోతల పథకాలు ఉన్నప్పటికీ ఎల్నినో ప్రభావంలో నందిగామ ప్రాంత ప్రజలు సైతం తాగునీరు సాగునీరు సమస్యను ఎదుర్కొంటున్నారని, తక్షణమే ప్రభుత్వం స్పందించి స్థానిక రైతాంగానికి, నియోజకవర్గ ప్రజలకు సాగునీరు తాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే నిత్యావసరాలైన బియ్యం కందిపప్పు నూనెలు కూరగాయలు సామాన్యులకు అందుబాటు లో లేని పరిస్థితులు ఏర్పడ్డాయని, ధరలు నియంత్రించి సామాన్యుల సంక్షేమం కోసం కృషి చేయాల్సిన ప్రభుత్వాలు సంక్షేమాన్ని గాలికొదిలేసాయన్నారు. జాబ్ క్యాలెండర్ కొత్త కొత్త ఉద్యోగాలు అంటూ ప్రగల్భాలు పలికి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు ఎంత మంది యువత కు ఉద్యోగాలు కల్పించారో చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను నిరసిస్తూ ఈనెల 1న ఢిల్లీలో జరుగుతున్న సభా కార్యక్రమానికి వేలాదిగా కార్యకర్తలు ప్రజలు తరలిరావాలని కోరారు. మార్పు కోసం మార్పు కావాలి మార్పు రావాలి అంటూ ఢిల్లీలో జరుగుతున్న కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ భాగస్వామ్య కావాలని జగ్గయ్యపేట కార్యదర్శి జే. శ్రీనివాసరావు కోరారు.

## తక్షణమే రిజర్వాయర్లకు 30టి ఎంసి ల నీటిని ఎత్తిపోయాలి:

**మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**

**సిద్దిపేట :** రైతు లు నీటిని ఎత్తి పోస్తారని ఎదురు చూస్తున్నారు రిజర్వాయర్ల దుస్థితి చూస్తే మాత్రం దుఃఖం వస్తోందని ఆవేదన వ్యక్తం చేసిన హరీష్ రావు. జిల్లా లో వచ్చే ఏడాది జులై నాటికీ సాగు, త్రాగు నీటి కొరత లేకుండా చూడాలిరైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ఇరిగేషన్, వ్యవసాయ అధికారులు సమన్వయం తో పని చేయాలిజిల్లా కలెక్టర్ కి, ఇరిగేషన్ అడ్వైజరి కమిటీ కి లేఖ వ్రాసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు. జిల్లాలోని రిజర్వాయర్లలో తక్షణమే 30 టీఎంసీల నీటిని ఎత్తిపోయడం మరియు వచ్చే వానాకాలం వరకు జిల్లా రైతులకు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మళ్లీ వేసవిలో నీటిని ఎత్తిపోయడానికి మిడ్ మానేరులో సరిపడా నీళ్లను నిల్వ చేసేలా చర్యలు చేపట్టాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు జిల్లా కలెక్టర్ కి, ఇరిగిషన్ అడ్వైజరి కమిటీకి లేఖ వ్రాసారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జిల్లా ఇరిగేషన్ అడ్వైజరీ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగే సమావేశం సందర్భంగా జిల్లా కలెక్టర్ కి హరీష్ రావు లేఖ వ్రాసి పలు అంశాలు కమిటీ ద్రుష్టి కి తెచ్చారు. ఎల్నినో ప్రభావంతో జిల్లా స్థాయిలో ఇరిగేషన్ కమిటీ సమావేశాన్ని నిర్వహిసున్న నేపథ్యంలో మీ దృష్టికి కొన్ని అంశాలు తెస్తున్నానని లేఖలో పేర్కొన్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టులో భాగంగా సిద్దిపేట జిల్లాలో అన్నపూర్ణ, రం గనాయకసాగర్, కొమురవెల్లి మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్లను నిర్మిం చుకున్నాము. ప్రతీఏటా ఈ సమయం వరకే రిజర్వాయర్లలోకి రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మిడ్ మానేరు రిజర్వాయర్ నుండి నీటిని ఎత్తిపోయడం జరిగేది. కానీ ఈసారి ఇంకా ఎత్తి పోతలు ప్రారంభించలేదన్నారు.

# బిజినెస్

## త్వరలో చలామణిలోకి పాలిమర్ కరెన్సీ నోట్‌లు.. కేంద్రం గ్రీన్ సిగ్నల్!



దేశంలో త్వరలో పాలిమర్ కరెన్సీ నోట్లు చెలామణిలోకి రానున్నాయి. రూ.10, రూ.20 విలువ కలిగిన పాలిమర్ నోట్లను క్షేత్రస్థాయి ప్రయోగాల కోసం జారీ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఒక్కో డినామినేషన్ లో వంద కోట్ల చొప్పున నోట్లను ప్రయోగాత్మకంగా జారీచేసే ప్రతిపాదనను ఆమోదించినట్టు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేడు పార్లమెంటుకు వెల్లడించారు. భారతీయ రిజర్వ్ బ్యాంక్ సెంట్రల్ బోర్డు సిఫార్సు మేరకు 'ఆర్‌బీఐ చట్టం-1934' లోని సెక్షన్ 25 ప్రకారం ఈ ప్రతిపాదనను ప్రభుత్వానికి పంపింది. ఈ క్షేత్రస్థాయి ప్రయోగాలు విజయవంతమైతే భవిష్యత్తులో ఈ రెండు విలువల్లోని పాలిమర్ నోట్లను క్రమబద్ధంగా జారీచేసే అవకాశం ఉంటుంది. అయితే ప్రస్తుతం చెలామణిలో ఉన్న కాగితపు నోట్ల స్థానంలో వీటిని తీసుకురావడం లేదని, వాటితో పాటే ఈ కొత్త నోట్లు కూడా అందుబాటులో ఉంటాయని ప్రభుత్వం స్పష్టంచేసింది. అయితే పాలిమర్ నోట్ల సేకరణ ప్రక్రియ ఇంకా ప్రాథమిక దశలోనే ఉందని ఆర్‌బీఐ పేర్కొన్నది. అందువల్ల వీటిని ఎప్పుడు ప్రవేశపెడతారు..? దీనికి ఎంత ఖర్చవుతుంది..? అనే విషయాలపై ఇప్పుడే కచ్చితమైన వివరాలు చెప్పలేమని తెలిపింది. అంతర్జాతీయంగా చూస్తే, కాగితపు నోట్లతో పోలిస్తే పాలిమర్ నోట్లు ఎక్కువ కాలం మన్నుతాయి. ఈ ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకునే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

## ఆడి కొత్త ప్లాన్.. వచ్చే మూడేళ్లలో..




వచ్చే మూడేళ్లలో తమ మార్కెట్ వాటాను రెట్టింపు చేసుకోవాలని నిర్దేశించుకున్నట్లు వాహనాల దిగ్గజం ఆడి ఇండియా బ్రాండ్ డైరెక్టర్ బల్బీర్ సింగ్ ధిల్లాన్ తెలిపారు. ప్రస్తుతం సంస్థకు 8 శాతం మార్కెట్ వాటా ఉన్నట్లు పేర్కొన్నారు. మరోవైపు, రాబోయే పండుగల సీజన్‌లో సరికొత్త ఆడి క్యూ3తో మొదలుపెట్టి 2027 నాటికి మొత్తం మూడు కొత్త ఉత్పత్తులను ప్రవేశపెట్టనున్నట్లు వివరించారు. 2027లో నెక్స్ట్ జనరేషన్ ఆడి ఏ5, ఫ్లాగ్‌షిప్ ఆడి క్యూ9ని అందుబాటులోకి తేనున్నట్లు ధిల్లాన్ పేర్కొన్నారు. ఇక ద్వితీయ, తృతీయ శ్రేణి మార్కెట్లపై ప్రధానంగా దృష్టి పెడుతూ వచ్చే ఏడాది ఆఖరు నాటికి రిటైల్ నెట్‌వర్క్‌ని 25 శాతం పైగా విస్తరించనున్నట్లు వివరించారు. షోరూమ్‌ల సంఖ్యను 40కి పెంచుకోనున్నట్లు వివరించారు. ప్రస్తుత డీలర్‌ప్‌లను తమ ప్రోగ్రెసివ్ షోరూమ్ కాన్సెప్టునకు కూడా అప్‌గ్రేడ్ చేస్తున్నట్లు చెప్పారు.

# 6 రోజుల్లో 9800.. 2 నెలల గరిష్ఠానికి బంగారం ధర

**దిల్లీ:** దేశంలో బంగారం, వెండి ధరలు మరోసారి పెరిగాయి. 10 గ్రాముల పసిడి ధర తాజాగా రూ.1200 పెరగడంతో దేశ రాజధాని దిల్లీలో పసిడి ధర రెండు నెలల గరిష్ఠమైన రూ.1.57 లక్షల స్థాయికి చేరింది. వెండి సైతం కిలోకు రూ.2 వేలు పెరిగి రూ.2.42 లక్షలకు చేరింది. అంతర్జాతీయంగా చమురు మంటలు కొనసాగుతున్నా ట్రేడర్ల నుంచి బలమైన డిమాండ్ కారణంగా బంగారం ధరలు పెరుగుతున్నాయి. గడిచిన ఆరు రోజుల్లో 10 గ్రాముల పసిడి ధర మొత్తంగా రూ.9800 మేర పెరిగింది. 10 గ్రాముల పసిడి ధర జూన్ 12న రూ.1.56 లక్షలు ఉండగా.. ఇప్పుడు మళ్లీ అదే స్థాయికి చేరింది. ఆగస్టు 3న బంగారం ధర రూ.1.47 లక్షలుగా ఉంది. అటు వెండి సైతం కిలో రూ.2 వేలు పెరిగి రూ.2.42 లక్షలకు చేరింది. ఏప్రిల్ 30న చివరిసారిగా వెండి ఈ ధర పలికింది. అంతర్జాతీయ విపణిలో స్పాట్ గోల్డ్ ఔన్సు 4399 డాలర్లు, వెండి ఔన్సు 65 డాలర్లు చొప్పున ట్రేడవుతున్నాయి. దీన్ని అనుసరించి మంగళవారం సాయంత్రం 6 గంటల సమయానికి హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లోనూ పసిడి ధర రూ.1.57 లక్షలు, వెండి రూ.2.42 లక్షలు చొప్పున పలుకుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్ మార్కెట్‌లో ఔన్సు బంగారం ధర 4,435 డాలర్ల స్థాయికి చేరినప్పుడూ చమురు ధరల్లో పెరుగుదల కారణంగా ధరలు దిగి వచ్చాయి. ఇప్పుడు కూడా



హర్మూజ్‌ను తెరిచే విషయంలో అనిశ్చితి కొనసాగుతున్న వేళ క్రూడాయిల్ ధరలు అధిక స్థాయిలో కొనసాగుతున్నాయి. అయినప్పటికీ.. బంగారం, వెండి ధరలు గరిష్ఠ స్థాయిలో కొనసాగుతున్నాయని విశ్లేషకులు పేర్కొంటున్నారు. అయితే, జులై నెలకు సంబంధించి అమెరికాలో కన్స్యూమర్ ప్రైస్ ఆధారిత ద్రవ్యోల్బణ గణాంకాల గురువారం వెలువడునున్నాయి. దీని ఆధారంగా అక్కడి ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లపై ఒక అంచనాకు వస్తుంది. ఈ డేటా బంగారం, వెండి ధరలను ప్రభావితం చేయొచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్.. సెన్సెక్స్ 388 పాయింట్లు పతనం

భారత స్టాక్ మార్కెట్ మంగళవారం నష్టాల్లో ముగిసింది. సోమవారం లాభాల్లో ముగిసినప్పటికీ.. మంగళవారం నష్టాల బాటలోనే సాగింది. మధ్యాహ్నం 3.30 గంటలకు ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్‌ఈ సెన్సెక్స్ 388 పాయింట్లు నష్టపోగా, నిఫ్టీ 112 పాయింట్లు నష్టపోయింది. ఉదయం ట్రేడింగ్ నష్టాల్లోనే ప్రారంభమైంది. సోమవారం నాటి ముగింపుతో పోలిస్తే ఉదయం సెన్సెక్స్ 320 పాయింట్లు తక్కువగా 78,204 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. నిఫ్టీ 94 పాయింట్ల నష్టంతో 24,490 వద్ద ప్రారంభమైంది. చివరకు బీఎస్‌ఈ సెన్సెక్స్ 388.19 పాయింట్ల (0.49 శాతం) నష్టంతో 78,154.25 వద్ద ముగిసింది. ఎన్‌ఎస్‌ఈ నిఫ్టీ కూడా 112.10 పాయింట్లు (0.46 శాతం) నష్టంతో 24,471.70 వద్ద ముగిసింది. బ్రాడర్ మార్కెట్ మాత్రం మిశ్రమ ఫలితాల్ని సాధించింది. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్ సెలెక్ట్ ఇండెక్స్ 2.02 పాయింట్లు (0.01 శాతం) నష్టపోగా, బీఎస్‌ఈ స్మాల్‌క్యాప్ సెలెక్ట్ ఇండెక్స్ 34.63 పాయింట్లు (0.38 శాతం) లాభాలు పొందింది. నిఫ్టీ ఎఫ్‌ఎంసీజీ 1.17 శాతం నష్టపోయింది. నిఫ్టీ రియాల్టీ 1 శాతం నష్టపోయింది. నిఫ్టీ ఫార్మా మాత్రం 1.02 శాతం లాభపడింది. బీఎస్‌ఈ సెన్సెక్స్ 30 ఇండెక్స్‌లో టైటాన్, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్, ఇన్ఫోసిస్, ఎటర్నల్ లాభపడ్డాయి. ఎటర్నల్ అత్యధికంగా 2.01 శాతం లాభపడింది. మరోవైపు భారతీ ఎయిర్‌టెల్, బజాజ్ ఫైనాన్స్, ఇండిగో, అల్ట్రాటెక్ సిమెంట్, యాక్సిస్ బ్యాంక్ సంస్థలు నష్టాల్లో ముగిశాయి. ముఖ్యంగా అల్ట్రాటెక్ సిమెంట్ సంస్థ 2.75 శాతం నష్టపోయింది. అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో క్రూడాయిల్ ధరలు పెరగడం మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. దీంతో ట్రేడింగ్ నష్టాల్లో ముగిసింది. డాలర్‌తో రూపాయి మారక విలువ



మరింత బలపడింది. మంగళవారం 15 పైసలు తగ్గిన రూపాయి 95.43 వద్ద కొనసాగుతోంది. ఉదయం 95.38 వద్ద ఓపెన్ కాగా, మధ్యలో 95.37కు చేరింది. చివరకు 95.43 వద్ద ముగిసింది. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 0.13 శాతం తగ్గి, 87.61 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# సమర సన్నాహం..

## కొలంబోలో 6 రోజుల పాటు భారత్ ముమ్మర ప్రాక్టీస్

### క్లీన్‌స్వీప్ లక్ష్యంగా అస్త్రాలకు పదును

నమస్తే తెలంగాణ క్రీడా విభాగం : శ్రీలంకతో రెండు టెస్టుల సిరీస్ కోసం భారత్ మునుపెన్నడూ లేని విధంగా సన్నద్ధం అవుతోంది. ఈనెల 4న కొలంబోలో అడుగుపెట్టడం మొదలు అక్కడి నాన్‌డెస్క్రిప్ట్స్ క్రికెట్ క్లబ్ (ఎన్‌సీసీ) మైదానంలో వరుసగా ఆరు రోజుల పాటు ఎలాంటి విరామం లేకుండా చెమటలు చిందించింది. ఇందులో మూడు రోజుల పాటు సాగిన పూర్తి స్థాయి వామప్ మ్యాచ్‌తో పాటు, మిగిలిన రోజుల్లో రోజుకు ఐదు నుంచి ఆరు గంటల పాటు సాగిన కఠిన నెట్ సెషన్లు ఉన్నాయి. గిల్‌సేన ఇంత ముమ్మరంగా సాధన చేయడం వెనుక రెండు కారణాలున్నాయి. ఒకటి 18 ఏండ్ల నుంచి లంకపై ఒక్క టెస్టు సిరీస్ కోల్పోని రికార్డును కొనసాగించడం..రెండోది ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్ రేసులో నిలవాలంటే ఈ సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేయాల్సిన అవసరం ఉండటం. దాంతో ఈనెల 15న మొదలయ్యే సిరీస్ కోసం టీమ్ మేనేజ్‌మెంట్ ఏ చిన్న పొరపాటుకు కూడా తావివ్వకుండా పక్కా ప్రణాళికతో ఆటగాళ్లను సిద్ధం చేస్తోంది.





### ఓవైపు వామప్.. ఇంకోవైపు నెట్ సెషన్

ప్రస్తుత జట్టులో కేఎల్ రాహుల్, రవీంద్ర జడేజా, కుల్‌దీప్ యాదవ్‌కు మాత్రమే లంకలో టెస్టు మ్యాచ్‌లు ఆడిన అనుభవం ఉంది. మిగిలిన ఆటగాళ్లందరికీ ఇక్కడి పరిస్థితులు కొత్త. అందుకే లంకలో అడుగుపెట్టిన 24 గంటల్లోనే మైదానంలోకి దిగిన జట్టు ఇక్కడి విపరీతమైన వేడి, తీవ్రమైన తేమతో కూడిన వాతావరణానికి ఆటగాళ్లు అలవాటుపడేలా హెడ్ కోచ్ గంభీర్ ప్రాక్టీస్ సెషన్స్‌ను ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు, తిరిగి 2 నుంచి సాయంత్రం 5.30 వరకు రెండు విడతలుగా విభజించాడు. లంక ఎలెవన్‌తో జరిగిన వామప్ మ్యాచ్ సమయంలోనూ ఫీల్డింగ్ చేస్తున్న ఆటగాళ్లను మారుస్తూ, ఒకవైపు మ్యాచ్ ఆడుతూనే మరోవైపు సమాంతరంగా నెట్స్ ప్రాక్టీస్ చేయించడం గమనార్హం. ఎన్‌సీసీ మైదానంలో జరిగిన శిక్షణ ఎంత తీవ్రంగా సాగిందంటే, ప్రాక్టీస్ సెషన్ అని చూడకుండా ఫాస్ట్ బౌలర్లు నెట్స్‌లో పూర్తి వేగంతో విరుచుకుపడ్డారు. పంజాబ్ పేసర్ గుర్నూర్ బ్రార్ విసిరిన ఓ బంతి కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కుడి చేతి వేలుకు బలంగా తాకి గాయపరిచింది. ముందు జాగ్రత్తగా వామప్ మ్యాచ్ రెండు రోజుల ఆటకు దూరంగా ఉన్న గిల్ ఆఖరి రోజున ఓపెనర్‌గా బరిలోకి దిగి మెరుపు ఇన్నింగ్స్ ఆడి తన ఫిట్‌నెస్‌ను నిరూపించుకున్నాడు.

### పగుళ్ల పిచ్‌పై స్పిన్నర్లను ఎదుర్కొంటూ..

మూడు రోజుల వామప్ మ్యాచ్ ముగిసిన తర్వాత సోమవారం జట్టుకు విశ్రాంతి ఇస్తారని భావించినప్పటికీ, ప్రధాన పేసర్లను మినహాయించి మిగిలిన ఆటగాళ్లంతా ఎన్‌సీసీ మైదానంలో మళ్లీ మూడు గంటలకు పైగా చెమటోడ్చారు. టెస్టు మ్యాచ్‌లో నాలుగో రోజు నాటి పిచ్‌ను తలపించేలా పగుళ్లు ఉండి, స్పిన్, రివర్స్ స్వింగ్‌కు అనుకూలించేలా వికెట్‌ను తయారు చేయించుకొని మరీ దీనిపై జట్టులోని నలుగురు స్పిన్నర్లు రవీంద్ర జడేజా, కుల్‌దీప్ యాదవ్, మానవ్ సుతార్, సారాంశ్ జైన్ బౌలింగ్‌లో బ్యాటర్లు తమ డిఫెన్స్, ఫుట్‌వర్క్‌ను మెరుగుపరుచుకోవడంపై దృష్టి సారించారు. సీనియర్ బ్యాటర్ రాహుల్ స్పిన్నర్లను ఎదుర్కొనేందుకు ప్రత్యేకంగా స్వీప్, రివర్స్ స్వీప్ షాట్లపై సాధన చేశాడు. గతంలో ఇంగ్లండ్, ఐర్లాండ్ పర్యటనల్లో పరిస్థితులకు వేగంగా అలవాటు పడకపోవడం వల్ల జరిగిన నష్టాన్ని పునరావృతం కాకుండా చూడాలనే కసి జట్టులో స్పష్టంగా కనిపిస్తోంది. కొలంబోలో ఆరు రోజులు ఉన్న గిల్‌సేన తొలి టెస్టు కోసం మంగళవారం గాలెకు చేరుకుంది. బుధవారం ఒక్క రోజు విశ్రాంతి తీసుకొని గురువారం నుంచి మళ్లీ ప్రాక్టీస్ మొదలుపెట్టి గాలె టెస్టులో ఆడే తుది జట్టుపై ఓ అంచనాకు రానుంది.

### రివర్స్ స్వింగ్ కోసం గిల్ ప్రత్యేక సాధన

లంక పిచ్‌లపై ప్రధాన సవాలుగా మారే రివర్స్ స్వింగ్‌ను ఎదుర్కొనేందుకు గిల్ ప్రత్యేక ప్రణాళికను అమలు చేశాడు. టీమ్ మేనేజ్‌మెంట్ ప్రత్యేకంగా తెప్పించిన కూకబురా రెడ్ బాల్స్‌లో కొద్దిగా పాతబడ్డ (సెమీ ఓల్డ్) బంతులతో ప్రాక్టీస్ చేశాడు. త్రో-డౌన్ స్పెషలిస్టులతో పాటు పేసర్ ఆకిబ్ నబీ బౌలింగ్‌లో రివర్స్ స్వింగ్ అవుతున్న బంతులను దాదాపు 20 నిమిషాల పాటు ఎదుర్కొన్నాడు. శ్రీలంకలోని పొడి వాతావరణం, రఫ్ ఔట్‌ఫీల్డ్ వల్ల బంతి త్వరగా మెరుపు కోల్పోయి రివర్స్ స్వింగ్‌కు అనుకూలిస్తుంది. దీనికి కౌంటర్ ఇచ్చేందుకు గిల్ పాత బడ్డ బంతులతో ప్రాక్టీస్ చేశాడు.

# స్పోర్ట్స్

## టీమిండియాతో సిరీస్ ఖరారు.. భారత్‌లో వారి ఆతిథ్యం!



అఫ్గానిస్తాన్ క్రికెట్ బోర్డు (ఏసీబీ) టీమిండియాతో టీ20 సిరీస్‌ను ఖరారు చేసింది. ఇందులో భాగంగా భారత జట్టుతో మూడు టీ20 మ్యాచ్‌లు ఆడనుంది. అయితే, అఫ్గాన్ భారత్‌లోనే టీమిండియాకు ఆతిథ్యం ఇవ్వనుండటం విశేషం. కాగా అఫ్గానిస్తాన్‌లో మ్యాచ్‌లు నిర్వహించే పరిస్థితి లేదన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఏసీబీ భారత్ లేదంటే యూఏఈలలో పలు సిరీస్‌లకు ఆతిథ్యమిస్తోంది. ఈ క్రమంలో తాజాగా టీమిండియాతో భారత్‌లో తలపడేందుకు సిద్ధమైంది.

### షెడ్యూల్ ఖరారు

ఇందులో భాగంగా ఢిల్లీ వేదికగా టీమిండియా- అఫ్గానిస్తాన్ మధ్య సెప్టెంబరు 13, 15, 17 తేదీల్లో మూడు టీ20 మ్యాచ్‌ల నిర్వహణకు షెడ్యూల్ ఖరారైనట్లు తెలుస్తోంది. అరుణ్ జైట్లీ స్టేడియంలో ఈ మూడు మ్యాచ్‌లు నిర్వహిస్తారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే.. గతంలో ఐర్లాండ్, వెస్టిండీస్ జట్లకు అఫ్గానిస్తాన్ భారత్‌లో ఆతిథ్యం ఇచ్చిన సంగతి తెలిసిందే. 2017లో ఐర్లాండ్‌తో వైట్‌బాల్ సిరీస్ ఆడిన అఫ్గాన్ జట్టు.. 2017లో విండీస్‌తో ఆల్ ఫార్మాట్ సిరీస్ ఆడింది.

### టెస్టు, వన్డేలలో ఓటమి

ఇక ఇటీవల అఫ్గానిస్తాన్ భారత పర్యటనకు వచ్చిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ఆతిథ్య జట్టుతో జూన్‌లో ఒక టెస్టు, మూడు వన్డేలు ఆడింది. న్యూ చండీగఢ్‌లోని ముల్లన్‌పూర్ స్టేడియంలో జరిగిన టెస్టు మ్యాచ్‌లో భారత్.. అఫ్గాన్‌ను ఏకంగా ఇన్నింగ్స్ 300 పరుగుల తేడాతో మట్టికరిపించింది. ఇక మూడు వన్డేల సిరీస్‌లోనూ ఆతిథ్య భారత జట్టు.. అఫ్గాన్‌ను 3-0తో క్లీన్‌స్వీప్ చేసింది. తాజాగా మరోసారి అఫ్గాన్ టీమిండియాతో తలపడేందుకు సిద్ధమైంది. ఈసారి భారత్‌లో ఆతిథ్య దేశంగా అఫ్గాన్.. శ్రేయస్ అయ్యర్ సేనతో టీ20 సిరీస్ ఆడుతుంది. ఇదిలా ఉంటే.. టీ20 ప్రపంచకప్-2026లో భారత్‌ను చాంపియన్‌గా నిలిపిన సూర్యకుమార్ యాదవ్‌ను కెప్టెన్సీ బాధ్యతల నుంచి తొలగించిన బీసీసీఐ.. శ్రేయస్ అయ్యర్‌కు పగ్గాలు అప్పగించింది. అయితే, యూకే టూర్‌లో భాగంగా అతడికి ఆదిలోనే చేదు అనుభవం ఎదురైంది. పసికూన ఐర్లాండ్ చేతిలో టీ20 సిరీస్‌లో భారత్ 2-0తో వైట్‌వాష్ అయింది. ఆ తర్వాత ఇంగ్లండ్ చేతిలోనూ 4-0తో క్లీన్‌స్వీప్‌నకు గురై ఘోర పరాభవం ఎదుర్కొంది. అనంతరం జింబాబ్వే పర్యటనకు వెళ్లి.. ఆతిథ్య జట్టును 3-0తో వైట్‌వాష్ చేసి తిరిగి విజయాల బాట పట్టింది.

### శ్రీలంక పర్యటనలో

ఇక టీమిండియా ప్రస్తుతం శ్రీలంక పర్యటనలో ఉన్న సంగతి తెలిసిందే. ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ 2025-27లో భాగంగా ఆతిథ్య జట్టుతో గిల్ సేన రెండు మ్యాచ్‌లు ఆడుతుంది. ఇరుజట్ల మధ్య ఆగస్టు 15న తొలి టెస్టు.. ఆగస్టు 23న రెండో టెస్టు మొదలుకానున్నాయి. ఇందుకు గాలె, కొలంబో వేదికలు.



## అల్లరి నరేష్ 'రంభ ఊర్వశి మేనక' టీజర్ విడుదల..

**నవ్వులు పంచేందుకు వస్తోన్న టాలీవుడ్ కామెడీ కింగ్!**


టాలీవుడ్ కామెడీ కింగ్ అల్లరి నరేష్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'రంభ ఊర్వశి మేనక' చంద్రమోహన్ చింతడ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలున్నాయి. తాజాగా ఈ చిత్రానికి సంబంధించి మేకర్స్ టీజర్‌ను విడుదల చేశారు. ఈ చిత్రంలో అల్లరి నరేష్ సరసన నలుగురు కథానాయికలు రాశిసింగ్, విష్ణు ప్రియా, సురభి, ప్రిషా సింగ్ నటిస్తున్నారు. తన వంశ పారపర్యంగా వచ్చిన కోరికల బుక్‌తో భుమి మీదకి రంభ, ఊర్వశి, మేనకలను పిలిచిన అనంతరం జరిగిన పరిణామలు ఏంటి అనేది ఈ సినిమా స్టోరీ.వీశీజఅవం ప్రముఖ నిర్మాణ సంస్థ అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై వస్తున్న ఈ సినిమా పూర్తిగా వినోదాత్మక నేపథ్యంలో రూపొందుతోంది. విడుదలైన టీజర్ ఆద్యంతం నవ్వులు పూయిస్తూ, అల్లరి నరేష్ మార్క్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఉండబోతుందని స్పష్టం చేస్తోంది. ఈ చిత్రం సెప్టెంబర్ 04న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.



## ఐదేళ్ల తర్వాత మరో ఓటీటీకి మారుతి మూవీ.. స్ట్రీమింగ్ ఎక్కడంటే?

టాలీవుడ్ డైరెక్టర్ మారుతి దర్శకత్వంలో వచ్చిన లవ్ అండ్ రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ 'మంచి రోజులు వచ్చాయి'. ఈ మూవీలో సంతోష్ శోభన్, మెహరీన్ జంటగా నటించారు. 2021లో థియేటర్లలో రిలీజైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఫర్వాలేదనిపించింది. ప్రస్తుతం ఈ మూవీ ఆహా ఓటీటీలో అందుబాటులో ఉంది. అయితే దాదాపు రిలీజైన ఐదేళ్ల తర్వాత ఈ మూవీ మరో ఓటీటీకి వచ్చేసింది. ఈ రోజు నుంచే అమెజాన్ ప్రైమ్ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. కాగా.. ఈ మూవీని ఎస్‌కేఎన్, వీ సెల్యూలాయిడ్ బ్యానర్లపై సంయుక్తంగా నిర్మించారు. ఈ చిత్రానికి అనూప్ రూబెన్స్ సం?గీతం అందించారు. ఈ సినిమాలో వెన్నెల కిశోర్, సప్తగిరి, వైవా హర్ష, అశిష్ ఘోష్ ముఖ్యపాత్రల్లో నటించారు.

## భారీ రన్‌టైమ్‌తో రాబోతున్న యశ్ 'టాక్సీక్'.. సినిమా నిడివి ఎంతంటే?



సౌత్ ఇండియన్ రాకింగ్ స్టార్ యశ్ హీరోగా నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ పాన్ ఇండియా మూవీ 'టాక్సీక్' గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. కేజీఎఫ్ సిరీస్ తర్వాత యశ్ నుండి వస్తున్న చిత్రం కావడంతో ప్రేక్షకుల్లో మరియు ట్రేడ్ వర్గాల్లో విపరీతమైన క్రేజ్ ఉంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించి ఓ ఆసక్తికరమైన వార్త ఫిల్మ్ నగర్ సర్కిల్స్‌లో చక్కర్లు కొడుతోంది. ఈ చిత్రానికి 3 గంటల 11 నిమిషాల భారీ రన్‌టైమ్ ఉండబోతున్నట్లు సమాచారం. సినిమా కథాంశం, యాక్షన్ సీక్వెన్స్‌లు మరియు ఎమోషనల్ డ్రామాకు తగినట్లుగా నిడివి కాస్త ఎక్కువగా ఉండొచ్చని, దాదాపు మూడు గంటల పాటు సినిమాను నడిపించేలా దర్శకురాలు ప్లాన్ చేస్తున్నారనే చర్చ జరుగుతోంది. అయితే దీనిపై చిత్ర యూనిట్ నుంచి ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇక ఈ సినిమాను ఐమాక్స్ ఫార్మట్‌లలో కూడా విడుదల చేయబోతున్నారు. అయితే ఇందులో విశేషం ఏమిటంటే కన్నడ నుంచి రెండు సినిమాలను (కేజీఎఫ్ 2, టాక్సిక్) ఐమాక్స్ ఫార్మట్‌లో విడుదల చేసిన ఏకైక హీరోగా యష్ రికార్డులకెక్కాడు.



## ప్రశాంత్ వర్మ 'జై హనుమాన్'లో 'డీసీ' బ్యూటీ?

టాలీవుడ్ నుంచి రానున్న మోస్ట్ అవేటెడ్ పాన్ ఇండియా చిత్రాల్లో ప్రశాంత్ వర్మ తెరకెక్కిస్తున్న 'జై హనుమాన్' ఒకటి. బ్లాక్‌బస్టర్ 'హను-మాన్' చిత్రానికి సీక్వెల్‌గా వస్తున్న ఈ ప్రాజెక్ట్‌లో కన్నడ స్టార్ రిషబ్ శెట్టి హనుమంతుడిగా నటిస్తుండగా, యంగ్ హీరో తేజ సజ్జ కూడా కీలక పాత్రలో కనిపించనున్నారు. భారీ గ్యాప్ తర్వాత ఈ సినిమా ప్రస్తుతం శరవేగంగా జరుపుకుంటుంది. మైత్రి మూవీ మేకర్స్ అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ పౌరాణిక సూపర్‌హీరో చిత్రానికి ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇదిలాఉంటే, ఈ సినిమాకి సంబంధించి ఫిల్మ్ నగర్ సర్కిల్స్‌లో ఓ క్రేజీ బజ్ వైరల్ అవుతోంది. ఇటీవలి కాలంలో వరుస విజయాలతో దూసుకుపోతున్న ట్రెండింగ్ బ్యూటీ వామికా గబ్బి 'జై హనుమాన్' చిత్రంలో కీలక పాత్రలో నటించనున్నట్లు తెలుస్తోంది. ఇటీవలే కోలీవుడ్ హిట్ చిత్రం 'డిసి' లో తన అద్భుతమైన నటనతో మంచి మార్కులు కొట్టేసిన వామికా.. ఇప్పుడు ఈ భారీ ప్రాజెక్ట్‌లో భాగం కానుందనే వార్త అభిమానులను ఎంతగానో ఉత్సాహపరుస్తోంది. విభిన్న నటనతో ప్రేక్షకులను అలరిస్తున్న వామికా గబ్బి ఈ చిత్రంలో ఒక పవర్‌ఫుల్ రోల్‌లో కనిపించనుందని సమాచారం. అయితే దీనిపై చిత్ర యూనిట్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# మెగా క్యాంప్‌లో వరుస విజయాల జోరు..

**ఇక ఆ హీరో హిట్ కోసం ఫ్యాన్స్ ఎదురుచూపులు!**

టాలీవుడ్‌లో మెగా క్యాంప్‌కు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. మెగా కుటుంబం నుంచి వచ్చిన హీరోలు తమకంటూ ప్రత్యేకమైన మార్కెట్‌ను, భారీ అభిమానగణాన్ని సంపాదించుకున్నారు. అయితే ఇటీవల కాలంలో మెగా హీరోల సినిమాలు వరుసగా బాక్సాఫీస్ వద్ద సత్తా చాటుతుండటంతో అభిమానుల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది. ఒకరి తర్వాత ఒకరు విజయాలు అందుకుంటూ మెగా క్యాంప్‌లో హిట్‌ల జోరు కొనసాగిస్తున్నారు. ఇప్పటికే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ 'ఓజి', మెగాస్టార్ చిరంజీవి 'మన శంకర వరప్రసాద్ గారు', మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ 'పెద్ది' చిత్రాలతో బాక్సాఫీస్ వద్ద మంచి విజయాలను నమోదు చేశారు. ముఖ్యంగా ఈ సినిమాల విజయాలు ఆయా హీరోల అభిమానుల్లో భారీ సెలబ్రేషన్స్‌కు కారణమయ్యాయి. మెగా హీరోల సినిమాలు వరుసగా సక్సెస్ అవుతుండటంతో టాలీవుడ్‌లోనూ ఈ విజయాలపై ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. ఈ జాబితాలో తాజాగా మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ కూడా చేరిపోయారు. మేర్లపాక గాంధీ దర్శకత్వంలో తెరకెక్కిన 'కొరియన్ కనకరాజు' సినిమాతో వరుణ్ తేజ్ మంచి విజయాన్ని అందుకున్నారు. చాలా కాలంగా సరైన హిట్ కోసం ఎదురుచూస్తున్న వరుణ్‌కు ఈ సినిమా సక్సెస్ ఎంతో కీలకంగా మారింది. విభిన్నమైన కథాంశం, కామెడీ, హారర్ అంశాలతో తెరకెక్కిన ఈ సినిమా ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ అందుకోవడంతో బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు సాధిస్తోంది. దీంతో వరుణ్ తేజ్ అభిమానులు సంబరాల్లో మునిగిపోయారు. ముఖ్యంగా వరుస పరాజయాల తర్వాత వచ్చిన ఈ విజయం వరుణ్ కెరీర్‌కు కొత్త ఊపును ఇచ్చిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మెగా క్యాంప్‌లో వరుస విజయాల జోరు కొనసాగుతున్న నేపథ్యంలో ఇప్పుడు అభిమానుల దృష్టి సుప్రీమ్ హీరో సాయి ధరమ్ తేజ్‌పై పడింది. ప్రస్తుతం సాయి ధరమ్ తేజ్ తన కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్ 'సంబరాల ఏటి గట్టు' లో నటిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో, భారీ స్థాయిలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ఇప్పటికే మంచి అంచనాలు ఉన్నాయి. విభిన్నమైన కథ, యాక్షన్, విజువల్స్‌తో ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించేలా దర్శకుడు ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో మెగా హీరోల విజయాల పరంపరను సాయి ధరమ్ తేజ్ కూడా కొనసాగిస్తాడని అభిమానులు ఆశిస్తున్నారు. ఒకే కుటుంబానికి చెందిన హీరోలు వరుసగా విజయాలు అందుకోవడం అభిమానులకు పండగ వాతావరణాన్ని తీసుకొచ్చింది. పవన్ కళ్యాణ్, చిరంజీవి, రామ్ చరణ్, వరుణ్ తేజ్ విజయాల తర్వాత ఇప్పుడు సాయి ధరమ్ తేజ్ కూడా హిట్ కొడితే మెగా క్యాంప్‌కు మరింత బలమైన విజయ పరంపర ఏర్పడినట్లవుతుంది.



PRINTED AND PUBLISHED BY KANUGULA SRINIVAS ON BEHALF OF VIPLAV MEDIA PUBLICATIONS. AT M/S SMIL YS ONLINE H.NO : 6-7-48 VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY DIST, TELANGANA - 500 O70 AND PUBLISHED AT VIPLAV MEDIA PUBLICATIONS. H.NO : 18-7-496 KANDIKAL GATE, UPPUGUDA, HYDERABAD, TELANGANA - 500 053. CEO & CHIEF EDITOR VANGA NAGARAJ REDDY (RAJU), EDITOR VANGA VIPLAV TEJA. PRGI : TGBIL/26/A2289. PHONE NO: +9184990 94183, +9193945 17067